



# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY









SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 | సంచిక : 270 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | బుధవారం 18 జూన్ 2025 | పేజీలు : 12 | వెల : 2/-


# సర్క్యులర్ ఎకానమీపై త్వరలో నూతన పాలసీ



ఏడాదిలోగా రాష్ట్రంలో 3 'సర్క్యులర్ ఎకానమీ పార్కులు'

అక్టోబర్ 2 నుంచి 17 కార్పొరేషన్లలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం

87 పట్టణ ప్రాంతాల్లో 157 రెడ్యూస్-రీయూజ్-రీసైకిల్ సెంటర్లు

వ్యర్థాల నిర్వహణలో ప్రతిభ కనబరిచే వారికి 'స్వచ్ఛత' అవార్డులు

'సర్క్యులర్ ఎకానమీ'పై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు

**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ ప్రతినిధి**

రాష్ట్రంలో వ్యర్థాల నిర్వహణ వ్యవస్థను పటిష్టపరిచేలా... రెండు నెలల్లో సర్క్యులర్ ఎకానమీకి సంబంధించి తుది పాలసీని తీసుకురావాలని అధికారులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. మొదటగా రాష్ట్రంలోని 3 ప్రాంతాల్లో సర్క్యులర్ ఎకానమీ పార్కులను ఏడాదిలోగా ఏర్పాటు చేయాలని, అలాగే వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్లలో ఆధునిక యంత్రాలను వినియోగాన్ని పెంచాలని సూచించారు. రాష్ట్రంలో పేరుకుపోయిన చెత్తను వెంటనే తొలిగించాలని సీఎం ఆదేశించారు. 90 రోజుల్లోగా రీసైక్లింగ్, చెత్తను వేరు చేయడంపై కార్యాచరణ ప్రణాళిక ఇవ్వాలన్నారు. మంగళవారం సచివాలయంలో సర్క్యులర్ ఎకానమీపై అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. వ్యర్థాల నుంచి సంపద సృష్టి, వనరుల పునర్వినియోగంపై ప్రధానంగా చర్చించారు. 'సర్క్యులర్ ఎకానమీ పార్కులు' ఏర్పాటుపై 'మెటీరియల్ రీసైక్లింగ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా' ప్రతిపాదనలను పరిశీలించారు. మొదటిదశలో భాగంగా విశాఖపట్నంలో 400 ఎకరాల్లో ఏర్పాటు చేయనున్న 'సర్క్యులర్ ఎకానమీ పార్క్'ను అంతర్జాతీయ స్థాయిలో నిర్మించాలని, ఇందుకోసం వివిధ దేశాల్లోని పార్కులను పరిశీలించాలని ముఖ్యమంత్రి సూచించారు. వీటితో భారీగా పెట్టుబడులు వచ్చేలా చూడాలని చెప్పారు. సర్క్యులర్ ఎకానమీ కింద కేంద్ర ప్రభుత్వం గుర్తించిన - మిగతా3లో



## నా రాజీనామా కోరే నైతిక హక్కు మీకు లేదు

- బీజేపీపై కర్ణాటక సీఎం ఫైర్
- మహాకుంభమేళా తొక్కిసలాటలో 30 మంది మరణించారని, అందుకు బాధ్యత వహిస్తూ అక్కడి సీఎం రాజీనామా చేశారా..?
- అహ్మదాబాద్ విమాన ప్రమాదంలో 241 మంది ప్రాణాలు కోల్పోయారని అందుకు బాధ్యత వహిస్తూ ఎవరు రాజీనామా చేశారు



## ఇరాన్ బ్యాంకింగ్ వ్యవస్థపైనా ఇజ్రాయెల్ దెబ్బ!

- ఇరాన్ అణు స్థావరాలపై క్షిపణుల వర్షం
- ఆ దేశంలోని బ్యాంకింగ్ వ్యవస్థను కూడా దెబ్బ తీసేందుకు ప్రయత్నిస్తోంది
- ఇరాన్‌లో అతిపెద్ద బ్యాంక్ సెఫా బ్యాంక్‌పై ఇజ్రాయెల్ హ్యాకర్లు సైబర్ దాడికి పాల్పడినట్లు అక్కడి మీడియా వెబ్‌సైట్లలో కథనాలు

# మహిళపై పచ్చ సైకోల అరాచకం



- కుప్పంలో మహిళను చెట్టుకు కట్టేసిన ఘటనపై వైఎస్ జగన్ ఫైర్
- రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలకు ఇది నిదర్శనం
- 'మీ పాలనలో మహిళలకు లభిస్తున్న ఆత్మగౌరవం ఇదేనా?.

**తాడేపల్లి**

చంద్రబాబు సొంత నియోజకవర్గంలో మహిళపై పచ్చ సైకోల అరాచకంపై వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మండిపడ్డారు. చంద్రబాబు.. రాష్ట్రంలో మహిళలకు మీరు కల్పిస్తున్న రక్షణ ఇదేనా? అంటూ ప్రశ్నించారు. కుప్పంలో మహిళను చెట్టుకు కట్టేసిన ఘటనపై వైఎస్ జగన్ ఎక్స్ వేదికగా స్పందించారు. రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలకు ఇది నిదర్శనం అంటూ ధ్వజమెత్తారు.. 'మీ పాలనలో మహిళలకు లభిస్తున్న ఆత్మగౌరవం ఇదేనా?. సాక్షాత్తూ మీరు ప్రాతినిథ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గం నారాయణపురం గ్రామంలో ఒక మహిళను చెట్టుకు కట్టేసి, హింసిస్తున్న ఘటన, మీ దుర్మార్గపు పరిపాలన ఫలితమే. తిమ్మరాయప్ప అనే కూలీ అప్పు చెల్లించలేదనే కారణంతో అతని భార్య శిరీషను మీ పార్టీ కార్యకర్త చెట్టుకు కట్టేసి, హింసించాడు. ఆమె బిడ్డలు రోదిస్తున్నా సరే కనికరం చూపలేదు, విడిచిపెట్టలేదు. చంద్రబాబు.., మీ హయాంలో జరిగిన అనేక క్రూరమైన ఘటనల్లో ఇదొకటి. పొలిటికల్ గవర్నెన్స్, - మిగతా3లో




## భాషల ఆధారంగా దేశాన్ని విభజించలేం

- భారత్ ఆకాంక్షలతో కూడుకున్న దేశం
- భాషల ఆధారంగా విభజన జరగడం సరికాదు
- ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్
- దేశ భవిష్యత్తులను దృష్టిలో పెట్టుకుని, భాషా వివాదం నుంచి బయటపడాలి

## పునర్విభజనకు లైన్ క్లియర్!

ఏపీలో 225 నియోజకవర్గాలు

తెలంగాణలో 119 నుంచి 134కు పెంపు




**అమరావతి**

ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్థానాలు 175 నుంచి 225కు.. తెలంగాణ శాసనసభ స్థానాలు 119 నుంచి 134కు పెంపునకు మార్గం సుగమమైంది. దేశంలో జన గణన - మిగతా3లో



## అహ్మదాబాద్ దుర్ఘటన: 162 మృతదేహాలకు డీఎన్ఏ నిర్ధారణ

- ఈ నెల 12న అహ్మదాబాద్ లో ఘోర విమాన ప్రమాదం
- టేకాఫ్ తీసుకుంటూ కుప్పకూలిన ఎయిరిండియా విమానం
- 274 మంది మృతి
- మృతదేహాల గుర్తింపునకు డీఎన్ఏ పరీక్షలు నిర్వహిస్తున్న అధికారులు

గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో జరిగిన ఘోర ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంలో మరణించిన వారిలో 162 మంది డీఎన్ఏ నమూనాలు వారి కుటుంబ సభ్యులతో సరిపోలినట్లు అధికారులు మంగళవారం నాడు ధృవీకరించారు. ఇప్పటివరకు 120 మంది మృతదేహాలను వారి ఆత్మీయులకు అప్పగించినట్లు వారు తెలిపారు.

## ఏడాది సంబురాల్లో కనిపించని కమలం

- ప్రధానంగా ప్రజలను కలుసుకోవడం ప్రజల సంతృప్తిని లెక్క వేసుకోవడం వారికి అనుకూలంగా మళ్లీ కార్యక్రమాలు నిర్వహించడం అనేది రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమం.
- కూటమి పార్టీలుగా విజయం దక్కించుకున్న వాటిలో బీజేపీ కీలకమైంది.
- కేంద్రంలో మోడీ ప్రభుత్వం ఏర్పడడానికి రాష్ట్రంలో ఏర్పడిన చంద్రబాబు ప్రభుత్వం అత్యంత ముఖ్యమైనది

**విజయవాడ**

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది అయింది. ఈ ఏడాది కాలంలో జరిగిన పాలనపై రాష్ట్ర ప్రభుత్వం సంబరాలకు సిద్ధమైంది. ప్రధానంగా ప్రజలను కలుసుకోవడం ప్రజల సంతృప్తిని లెక్క వేసుకోవడం వారికి అనుకూలంగా మళ్లీ కార్యక్రమాలు నిర్వహించడం అనేది రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమం. అయితే కూటమి పార్టీలుగా విజయం దక్కించుకున్న వాటిలో బీజేపీ కీలకమైంది. కేంద్రంలో ఈరోజు మోడీ ప్రభుత్వం ఏర్పడడానికి రాష్ట్రంలో ఏర్పడిన చంద్రబాబు ప్రభుత్వం అత్యంత ముఖ్యమైనది. ఇది అందరికీ తెలిసిందే.ఇలాంటి సమయంలో కేంద్రంలో కూటమి ప్రభుత్వాన్ని బలపరుస్తున్న చంద్రబాబుకు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వాన్ని బలపరచాలన్నటువంటి ఆలోచన బిజెపికి రాకపోవడం చాలా శోచనీయం. ఎందుకంటే రాష్ట్రంలో ప్రభుత్వం ఏడాదిపాలనపై కార్యక్రమాలను నిర్వహిస్తున్నా.. బిజెపి నాయకులు ఎక్కడా కనిపించడం లేదు. ముఖ్యంగా తల్లికి వందనం వంటి పథకాన్ని అమలు చేసినప్పుడు కూడా దీనిపై - మిగతా3లో



## ఇరాన్ అణుకార్యక్రమం.. 'నిజమైన ముగింపే' కావాలి

- కాల్పుల విరమణ కాదు.. ట్రంప్ రియల్ ఎండ్ వ్యాఖ్యలు
- "ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందానికి కృషి చేస్తానని నేను చెప్పలేదు.
- దీనికి కచ్చితంగా ఓ నిజమైన ముగింపు ఉండాలి
- ఇరాన్ పూర్తిగా విరమించుకునేలా ఉండాలి"



# టీడీపీకి కోవర్టుగా వాసుపల్లి

**విశాఖపట్టణం :** మాజీ ఎమ్మెల్యే కదలికలు అనుమానాస్పదంగా ఉన్నాయా? ఆయన మాటలు ఇప్పుడే ఎందుకు తేడాగా వినిపిస్తున్నాయి? మామీద మీ పెత్తనం ఏంటి? ఎక్కువ చేస్తే? పార్టీ ఆఫీస్ మెట్లు కూడా ఎక్కబోమని ఎందుకు అంటున్నారు? చచ్చేదాకా వైసీపీలోనే ఉంటానని ఒకవైపు చెబుతూనే? మరోవైపు స్వరం మారుస్తున్న ఆ మాజీ ఎవరు? ఆయనకు వచ్చిన ఇబ్బంది ఏంటి? ఉత్తరాంధ్ర వైసీపీలో ఒక్కొక్కటిగా అసమ్మతి స్వరాలు పెరుగుతున్నాయా అంటే? అవును, అలాగే కనిపిస్తోందంటున్నారు పొలిటికల్ పండిట్స్. అందుకు తాజా ఉదాహరణగా? విశాఖ దక్షిణ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్‌ని చూపిస్తున్నారు. అంతకు ముందు సంగతి ఎలా ఉన్నా?. ఇటీవల వెన్నుపోటు దినం పోస్టర్ ఆవిష్కరణ వేదికగా ఆయన అన్న మాటలు, లేవనెత్తిన ప్రశ్నలు చర్చనీయాంశం అవుతున్నాయి. ఉత్తరాంధ్ర కో ఆర్డినేటర్ వ్యవస్థ పార్టీ అధినేతకు, తమకు మధ్య అడ్డుగోడగా మారిందన్న మాటల చుట్టూ రకరకాల విశ్లేషణలు పెరుగుతున్నాయి. గతంలో ఆ పోస్ట్‌లో ఉన్న విజయసాయిరెడ్డి చర్యలవల్ల ఒక్కో నియోజకవర్గంలో కనీసం 10వేల ఓట్లు కోల్పోయామన్న రాజకీయ సూత్రీకరణను తెరపైకి తెచ్చారు వాసుపల్లి. అలాంటి వ్యవస్థ ఇప్పటికీ అవసరమా?? అన్న అభిప్రాయంతో?. ప్రస్తుత కో ఆర్డినేటర్ కన్నబాబును కోట్ చేస్తూ? మాట్లాడ్డాన్ని కాస్త తేడాగానే చూస్తున్నాయట వైసీపీ వర్గాలు. ఇప్పుడు కూడా పాత పద్ధతులనే కొనసాగిస్తామని చెబితే? పార్టీ ఆఫీసులోకి కూడా అడుగు పెట్టబోనంటూ?. తీవ్రమైన వ్యాఖ్యలే చేశారు మాజీ ఎమ్మెల్యే. దీంతో వాసుపల్లి ఆలోచన ధోరణి వైసీపీ లో విస్తృత చర్చ జరుగుతోందట. ఓవైపు కూటమి ప్రభుత్వం ఏడాది వైఫల్యాలపై పోరాటానికి సమాయత్తం అవుతున్న టైంలో?. వాసుపల్లి లాంటి వాళ్ళు పాత చేదు జ్ఞాపకాలతోనే సహవాసం చేయడం ఏంటని మాట్లాడుకుంటున్నాయట పార్టీ వర్గాలు. ఇక్కడ టీడీపీతో పోలిక తీసుకురావడం మరింత ఇబ్బంది మారిందట వైసీపీ నాయకత్వానికి. వాసుపల్లి గణేష్ రాజకీయంగా ఎదిగింది, రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచింది టీడీపీలోనే. 2014, 2019లో విశాఖ దక్షిణ స్థానం నుంచి గెలిచారాయన. ఆ సమయంలో నేరుగా చంద్రబాబుతో మాట్లాడే అవకాశం ఉండేదని?కానీ? వైసీపీ అధికారంలో ఉన్నా?ప్రతిపక్షం లో కూర్చున్నా?. నియోజకవర్గ సమస్యల గురించి పార్టీ అధ్యక్షుడు జగన్‌కు నేరుగా రిపోర్ట్ చేసే అవకాశం లేకుండా పోయిందని, అదే అతిపెద్ద సమస్య అంటున్నారట ఈ



మాజీ.వాస్తవానికి 2024 ఎన్నికల ఫలితాలు మిగిలిన నియోజకర్గాలతో పోలిస్తే వాసుపల్లికి అతిపెద్ద షాక్. జనసేన పోటీ చేయడం, ప్రత్యర్థి వంశీకృష్ణ పొరుగు నియోజకవర్గం నుంచి రావడం, రెండు సార్లు గెలిచిన తన అనుభవం అన్నీ కలిసొచ్చి స్వల్ప మెజారిటీతో అయినా.. బయటపడతానని అనుకున్నారట ఆయనకానీ? ఆ అంచనాలను తల్లకిందులు చేస్తూ? ఎమ్మెల్యే వంశీకృష్ణ యాదవ్ 64వేలకు పైగా మెజార్టీతో గెలవడం చూసి వాసుపల్లి నిజంగానే షాకయ్యారన్నది లోకల్ వాయిస్. ఆ తర్వాతనే ఆయన పార్టీలోని అత్యంత కీలకమైన వ్యవస్థని టార్గెట్ చేస్తూ మాట్లాడటం యాధృచ్చికం కాకపోవచ్చని అంచనా వేస్తున్నారు విశ్లేషకులు. 2019లో టీడీపీ నుంచి గెలిచి ఏడాది కాలానికే జెండా పీకేశారు ఈ మత్స్యకార నేత. వైసీపీ అధినాయకత్వం సాదరంగా స్వాగతించినప్పటికీ నియోజకవర్గ రాజకీయాలు కంట్లో నలుసుగా మారాయట. అప్పటి వైసీపీ నేత, బ్రాహ్మణ కార్పొరే షన్ మాజీ చైర్మన్ సీతంరాజు సుధాకర్ వర్సెస్ వాసుపల్లిగా వ్యవహారం నడిచేది. అప్పటి పార్టీ ముఖ్యనేత విజయ సాయిరెడ్డి ప్రమేయంతోనే తాను ఇబ్బంది పడాల్సి వచ్చిందన్న అభిప్రాయం ఆయనలో ఉందట. ఇక ఎన్నికలకు ముందు సుధాకర్ పార్టీ మారిపోయి దక్షిణ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ అయ్యారు. ఇక దక్షిణ నియోజకవర్గం వైసీపీలో తనకు ఇబ్బంది లేదనుకుంటున్న టైంలో చేసిన తాజా వ్యాఖ్యలు ఇప్పుడు పార్టీలో కలకలం రేపుతున్నాయి. ఇప్పుడు ఆయన స్వరం ఎందుకు మారిందన్న చర్చలు జరుగుతున్నాయి. రాష్ట్రంలో అధికారం మారిన వెంటనే ఆయన తిరిగి కూటమికి దగ్గరవుతారని అనుకున్నారు అంతా. గణేష్ కుమార్ మాత్రం ప్రాణం వున్నంత వరకు వైసీపీలోనేనని తేల్చేశారు. అలాంటప్పుడు ఈ అసంతృప్త స్వరం ఎందుకంటే? అందుకు వేరే బలమైన కారణాలున్నాయన్న విశ్లేషణలు నడుస్తున్నాయి. విశాఖ దక్షిణంలో బలపడేందుకు మాజీ ఎమ్మెల్యే ద్రోణంరాజు శ్రీనివాస్ కుటుంబం ప్రయత్నం చేస్తోందట. అలాగే? ఒకరిద్దరు మాజీ ఎమ్మెల్యేలు కూడా యాక్టివేట్ అవుతున్నట్టు సమాచారం. వాళ్ళకు పార్టీలోని సీనియర్లు సహకరిస్తున్నారన్న అనుమానమే ఆయన అసహనానికి కారణం కావచ్చంటున్నారు. అందుకే కో ఆర్డినేటర్ వ్యవస్థను కూడా ప్రశ్నిస్తుండవచ్చన్నది ఓ వాదన. మొత్తం మీద వైసీపీలోని అత్యంత కీలకమైన వ్యవస్థ టార్గెట్‌గా వాసుపల్లి సంధించిన అసంతృప్తి అస్త్రం ఎన్ని మలుపులు తిరుగుతుందో చూడాలి.

# అక్కా చెల్లెళ్ల మధ్య పెరిగిన దూరం

**కర్నూలు :** ప్రముఖ రాజకీయ కుటుంబానికి చెందిన ఆ అక్కచెల్లెళ్ళ మధ్య ఏదో జరుగుతోందా? ఇబ్బంది వచ్చినప్పుడు కూడా కనీసం ఒకర్ని ఒకరు పరామర్శించుకోలేనంత అగాథం పెరిగిపోయిందా? సినిమా, రాజకీయం కలగలిసిపోయిన ట్టుగా ఉండే ఆ సిస్టర్స్ ఎవరు? వాళ్ళ మధ్య సఖ్యత లేదన్న అనుమానాలు ఇప్పుడెందుకు వచ్చాయి? నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ ఎమ్మెల్యే, మాజీ మంత్రి భూమా అఖిలప్రియను వివాదాలు చుట్టుముడతాయో? లేక ఆమే వివాదాలను వెతుక్కుంటూ వెళ్తారో తెలీదుగానీ? ఎప్పుడూ ఏదోఒక వివాదాస్పద టాపిక్‌తో చర్చల్లో వుంటున్నారు ఆమె. ఆ పరంపరలోనే? తాజాగా వివాదం ఆమె ఖాతాలో పడింది. కాకుంటే? ఈసారి ఇది మరింత తీవ్రమైనది, రక్త సంబంధానికి సంబంధించినదని చెప్పుకుంటున్నారు నియోజకవర్గంలో. దొర్నిపాడు మండలం డబ్ల్యూ గోవిందిన్నెలో జరిగిన ఓ కార్యక్రమానికి వెళ్ళారు అఖిల. అక్కడే? అనుకోకుండా స్పృహ తప్పి పడిపోయారామె. గోవిందిన్నెలో మూలపెద్దమ్మ దేవర గండ దీపం మోశాక స్పృహ తప్పి పడిపోయారు ఎమ్మెల్యే. ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రాథమిక చికిత్స చేసి నంద్యాల ఆసుపత్రికి తరలించారు. మరుసటి రోజు వరకు అన్ని పరీక్షలు చేయించుకొని ఎలాంటి అనారోగ్యం లేదని నిర్ధారించుకున్న తర్వాత డిశ్చార్జ్ అయ్యారామె. అటు మూల పెద్దమ్మ దేవర ఉత్సవాలకు అఖిలప్రియ సొంత చెల్లెలు మౌనిక, ఆమె భర్త మంచు మనోజ్ కూడా వచ్చారు. అఖిల పెదనాన్న భూమా బ్రహ్మానంద రెడ్డి ఆహ్వానం మేరకు వాళ్ళు కూడా ఉత్సవాలకు హాజరయ్యారట. కానీ? బ్రహ్మానంద రెడ్డి ఇంటికి అఖిలప్రియ వెళ్ళలేదు. అది వేరే సంగతి. ఇక అఖిల స్పృహ తప్పి పడిపోయిన సమయంలో మౌనిక దంపతులు కూడా అదే ఊళ్ళో ఉన్నారట. కానీ? వాళ్ళు అదేమీ పట్టించుకోకుండా? అమ్మవారి దర్శనం చేసుకొని వెళ్లిపోయారు. అఖిల స్పృహ తప్పి పడిపోయి ఒక రోజంతా ఆసుపత్రిలో వున్నా? సొంత చెల్లి దంపతులు పరామర్శించక పోవడం చర్చనీయాంశమైంది. ఎమ్మెల్యే అఖిలను మంత్రి ఫరూక్, ఇతర ముఖ్య నేతలు, ఆళ్లగడ్డ టీడీపీ శ్రేణులు పెద్ద ఎత్తున ఆస్పత్రికి వెళ్లి పరామర్శించారు. అయినాసరే?. ఘటన





జరిగినప్పుడు అక్కడికి దగ్గర్లోనే ఉన్న సొంత చెల్లి మౌనిక పరామర్శించకపోవడం ఏంటన్నది ప్రస్తుతం నంద్యాల పొలిటికల్ సర్కిల్స్‌లో బిగ్ క్వశ్చన్.ఆ మధ్య జరిగిన దివంగత భూమా శోభానాగిరెడ్డి వర్ధంతి కార్యక్రమానికి మౌనిక, మంచు మనోజ్ వెళ్లిన సందర్భంలోనూ అక్కచెల్లెళ్ళ మధ్య మాటలు లేవు. కేవలం భూమా ఘాట్ కు వెళ్లి నివాళులు అర్పించి అటు నుంచి ఆటే వెళ్లిపోయారు మౌనిక దంపతులు. అప్పుడు అఖిలప్రియ ఇంటికి వెళ్ళలేదట. రెండేళ్ల క్రితం కూడా ఇలాగే భూమా ఘాట్‌కు వెళ్లి అఖిలను కలవకుండానే మౌనిక దంపతులు వెళ్లిపోయారు. వాటన్నిటిని ఇప్పుడు జరిగిన తాజా ఎపిసోడ్‌తో పోల్చి చూసుకుంటున్నవాళ్ళు?. భూమా సిస్టర్స్ మధ్య సత్సంబంధాలు లేవా అని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారట. కొన్నేళ్లుగా ఇద్దరూ కలిసిన సందర్భాలు కూడా లేవట. దీంతో గ్యాప్ గట్టిగా ఉందనే ప్రచారం ఊపందుకుంది. వాస్తవంగా? భూమా కుటుంబానికి సంబంధించి ఇది వ్యక్తిగత విషయమే అయినా? రాజకీయ, సినీ రంగంతో ఉన్న సంబంధాల కారణంగా చర్చనీయాంశం అవుతోంది. అటు తనను పరామర్శించకుండానే మౌనిక, మనోజ్ దంపతులు వెళ్లిపోవడంపై అఖిలప్రియ కూడా ఆసక్తికర వ్యాఖ్యలు కూడా చేశారు. నేను కళ్ళు తిరిగి పడిపోయి హాస్పిటల్ లో ఉంటే? ఆ విషయం వదిలేసి పరామర్శలకు ఎవరు వచ్చారు, ఎవరు రాలేదని మాట్లాడుకోవడం కరెక్ట్ కాదంటూ అసంతృప్తి వ్యక్తం చేశారామె. అంతవరకు ఓకే అనుకున్నా?. చెల్లెలు తర్వాత ఫోన్లో అయినా పరామర్శించిందా అన్న విషయంలో మాత్రం క్లారిటీ ఇవ్వడంలేదు ఎమ్మెల్యే. ఈ విషయంలో మౌనిక వైపు వాదన మరోలా ఉందట. అఖిల ఆసుత్రిలో చేరే సమయానికి తాము అక్కడి నుంచి వచ్చేశామని, ఆమె పడిపోయిన విషయం తమకు తెలియదని మంచు మనోజ్ వ్యక్తిగత సిబ్బంది చెబుతున్నట్టు సమాచారం. మొత్తమ్మీద ఎమ్మెల్యే భూమా అఖిల అనారోగ్యం ప్రస్తుతం పొలిటికల్ కలర్ పులుముకుంటోంది. అక్క చెల్లెళ్ళ మధ్య ఏదో ఉందని ఊహాగానాలు పెరుగుతున్న క్రమంలో అలాంటిదేం లేదని ఇద్దరూ ఖండించకపోవడాన్ని ప్రత్యేకంగానే చూడాలంటున్నారు.

## అనవసర రాద్ధాంతంతో వైసీపీ

**విజయవాడ :** ఇంటిలో తిరుగుతున్న ఫ్యాన్ కు బేరింగులు బాగుంటేనే దాని నుంచి నలుదిక్కులా గాలి వస్తుంది. శబ్దం లేకుండా ఫ్యాన్ ఆహ్లాదాన్ని అందిస్తుంది. రాత్రి వేళ సుఖమయ నిద్రను అందిస్తుంది. ఫ్యాన్ లోని ఇతరత్రా పరికరాల కంటే బేరింగులే కీలక భూమిక పోషిస్తాయి. అలాంటి ఫ్యాన్ ను పట్టుకుని ఎన్నికల ప్రచారంలో వైసీపీ అదినేత, ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఫ్యాన్ ఇంటిలో ఉండాలి.. టీడీపీ గుర్తు సైకిల్ ఇంటి బయట ఉండాలి, ఇక జనసేన గుర్తు గ్లాసు సింకులో ఉండాలంటూ రిథమిక్ డైలాగులు చెప్పిన విషయం గుర్తుండే ఉంటుంది. అయితే ఇప్పుడు వైసీపీ పరిస్థితి చూస్తే? ఆ పార్టీ గుర్తు ఫ్యాన్ కే బేరింగులు పూర్తిగా పాడైపోయాయని చెప్పక తప్పదు.ఇక అసలు విషయంలోకి వస్తే? జగన్ అమలు చేసిన అమ్మ ఒడి మాదిరిగానే కూటమి సర్కారు ఇటీవలే తల్లికి వందనం పేరిట కార్యక్రమాన్ని ప్రారంబించింది. ఈ పథకంపై ఆది నుంచి కూడా తనదైన శైలి విమర్శలు గుప్పిస్తూ వస్తున్న వైసీపి ఎక్కడికక్కడ కూటమి పార్టీలను ప్రత్యేకించి టీడీపీని ఎద్దేవా చేసేందుకు వైసీపీ నేతలు చేయని యత్నం లేదంటే అతిశయోక్తి కాదు. ఈ విమర్శలన్నింటినీ తట్టుకుని మరీ కూటమి సర్కారు తల్లికి వందనాన్ని ఘనంగా ప్రారంభించింది. ముందుగా చెప్పినట్టుగా ఇంటిలో ఎంతమంది పిల్లలుంటే అంతమందికి తల్లికి వందనం పథకాన్ని అమలు చేస్తామన్న కూటమి మాట తప్పలేదు. ఫలితంగా ఒక్కో ఇంటిలో ఐదుగురు, ఆరుగురు, కొన్ని కుటుంబాల్లో అయితే ఏకంగా 12 మంది పిల్లలకూ ఈ పథకం అందింది.అయితే పథకం ప్రారంభం అయిన వెంటనే ఈ పథకం అమలు తీరుపై వైసీపీ తనదైన శైలి విమర్శలు గుప్పించడం మొదలు పెట్టింది. తల్లికి వందనం రూ.15 వేల అని చెప్పి రూ.13 వేలు మాత్రమే ఇచ్చారన్న వైసీపీ?మిగిలిన రూ.2 వేలు లోకేశ్ ట్యాక్స్ కింద లోకేశ్ ఖాతాలకు మళ్లాయని ఆరోపించింది. ఈ ఆరోపణలపై టీడీపీ చాలా వేగంగా రియాక్ట్ అయ్యింది. అమ్మ ఒడిలో మీరు కూడా రూ.2 వేలు కట్ చేశారు కదా..మరి నాడు జగన్ ఖాతాలోకి వెళ్లాయా? అని ప్రశ్నించిన టీడీపీ? లోకేశ్ ఖాతాలోకి రూ.2 వేలు చేరినట్లుగా నిరూపించాలని డిమాండ్ చేసింది. ఈ విషయంలో స్వయంగా లోకేశే రంగంలోకి దిగి డెడ్ లైన్ విధించడంతో వైసీపీ సైలెంట్ అయిపోయింది. సారీ చెప్పాలని లోకేశ్ హెచ్చరించినా ఏదో మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తూ మిన్నకుండిపోయింది.ఇక ఆదివారం ఉదయం నుంచి వైసీపీ ఈ పథకంలో బారీ ఎత్తున అవినీతి జరిగిందంటూ ఊదరగొట్టింది. ఒక తల్లికి 360 మంది పిల్లలు ఉన్నారని, వారందరికీ తల్లికి వందనం కింద డబ్బులు వేశారని, అలాగే చాలా మంది పేర్ల కింద 150, 100.. ఇలా ఇష్టారాజ్యంగా పిల్లల పేర్లు రాసుకుని టీడీపీ నేతలు ఈ పథకం డబ్బులను కాజేశారంటూ ప్రచారం మొదలెట్టింది. అయితే ఈ ఆరోపణలపైనా టీడీపీ మరింత వేగంగా రియాక్ట్ అయ్యింది. తల్లికి వందనం పథకాన్ని తాము అనాథ శరణాలయాల పిల్లలకూ అమలు చేస్తున్నామని చెప్పిన టీడీపీ? ఆ పెద్ద పెద్ద సంఖ్యలన్నీ రాష్ట్రంలోని ఆయా అనాథ శరణాలయాలకు చెందిన జాబితాలేనని తేల్చిచెప్పింది. అయినా ఏదో జాబితాల్లో దొరికింది కదా అని క్షేత్ర స్థాయి పరిశీలన లేకుండానే విమర్శలు చేస్తే ఇలానే ఉంటుంది మరీ.

## సర్క్యులర్ ఎకానమీపై త్వరలో నూతన పాలసీ

-మొదటిపేజీ తరువాయి

మున్సిపల్, వాహనాలు, లిథియం బ్యాటరీలు, జిప్సం, టైర్లు, రబ్బర్, ఎలక్ట్రానిక్, వ్యవసాయం, పారిశ్రామిక, ఆక్వా వ్యర్థాలు వంటి 11 రంగాలపై దృష్టి పెట్టడంతో పాటు అదనంగా గనులు, చేనేత, పశుసంవర్ధక శాఖలతో కార్యాచరణ సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. నగర పాలక సంస్థలు, పంచాయతీల్లో జీరో వేస్ట్ లక్ష్య సాధనకు కృషి చేయాలని ముఖ్యమంత్రి చెప్పారు. వ్యర్థాల నిర్వహణలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన వాళ్లకు ప్రోత్సాహకంగా 'స్వచ్ఛత' అవార్డులను వచ్చేఏడాది అక్టోబర్ 2 నుంచి ఇవ్వాలని ముఖ్యమంత్రి సూచించారు. స్థానిక సంస్థలు, స్వయం సహాయక సంఘాలు, అంగన్వాడీలు, పాఠశాలలు-కళాశాలలు, బస్టాండ్లు, ఆస్పత్రులు, ఎన్జీవోలు, వివిధ ఆర్గనైజేషన్ల వారీగా అవార్డులు ఇవ్వాలని నిర్దేశించారు.

**ప్లాస్టిక్ రహిత నగరాలు :**

ఈ ఏడాది అక్టోబర్ 2 కల్లా రాష్ట్రంలోని విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి, రాజమండి... 4 నగరాలతో పాటు మరో 17 కార్పొరేషన్లలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ పూర్తిగా అరికట్టాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఈ నగరాల్లో క్లాత్ బ్యాగులు వినియోగాన్ని పెంచాలని చెప్పారు. అలాగే 87 పట్టణ ప్రాంతాల్లో 157 రెడ్యూస్-రీయూజ్-రీసైకిల్ సెంట్లర్ల ఏర్పాటు చేయాలని నిర్దేశించారు.

**మొత్తం 52 వేస్ట్ క్లస్టర్లు ఏర్పాటు**

జిల్లాకు రెండు చొప్పున రాష్ట్రంలోని పట్టణాలు, పంచాయతీ ప్రాంతాల్లో మొత్తం 52 వేస్ట్ క్లస్టర్లు ఏర్పాటు చేసినట్టు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. రాష్ట్రం నుంచి ప్రతీ ఏటా బ్యాటరీలు, ఇతర ఆటోమోటివ్ వ్యర్థాలు 36,588 టన్నులు, ప్లాస్టిక్ - పెట్ బాటిల్స్ వేస్ట్ 61,996 టన్నులు, ఇంజిన్ ఆయిల్స్ ఇతర హైడ్రాలిక్ చమురు వ్యర్థాలు 23,928 లీటర్లు, టైర్లు-రబ్బర్ 59,654 మెట్రిక్ టన్నుల వ్యర్థాలు వస్తున్నాయని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. అత్యధికంగా వ్యవసాయరంగం నుంచి 40 లక్షల మెట్రిక్ టన్నుల వ్యర్థాలు, పశువులు-ఆక్వా-పౌల్ట్రీ ఈ మూడు రంగాల నుంచి 347 లక్షల మెట్రిక్ టన్నుల వ్యర్థాలు వస్తున్నాయని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతీ రోజూ 88 లక్షల గృహాల నుంచి 1,329 మెట్రిక్ టన్నుల వ్యర్థాలు వస్తున్నాయని తెలిపారు. రాజస్థాన్, కర్నాటక, మహారాష్ట్రలో సర్క్యులర్ ఎకానమీ కోసం అందిస్తున్న ప్రోత్సాహకాల వివరాలను అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు.

**సర్క్యులర్ ఎకానమీ ప్రయోజనాలు :**

రాష్ట్రంలో సర్క్యులర్ ఎకానమీ సమర్థంగా అమలు చేయగలిగితే జీఎస్డీపీకి ఏడాదికి అదనంగా రూ.15,000 కోట్లు జత చేరుతుందని అంచనా. అలాగే మరో రూ.10,000 కోట్ల విలువైన మెటీరియల్‌ను ఉత్పత్తి రంగానికి సరఫరా చేసే అవకాశం ఉంటుంది. ఈ విలువ జోడింపుతో రాష్ట్రం జీఎస్టీ రూపంలో రూ.3,000 కోట్ల ప్రతీ ఏటా ఆర్జించవచ్చు. మరోవైపు ప్రత్యక్షంగా 1,00,000 మందికి ఉద్యోగావకాశాలు దక్కనున్నాయి. 10 వేల మైక్రో ఎంట్రప్రెన్యూర్లకు ఉపాధి లభిస్తుంది. దీంతోపాటు పరోక్షంగా 10 లక్షల మందికి ఉపాధి కలుగుతుంది. దీనికి తోడు పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుంది. కర్బన వాయువుల విడుదల తగ్గుతుంది. భూ, జల, వాయ కాలుష్యాన్ని గణనీయంగా అరికట్టవచ్చు.

## పునర్విభజనకు లైన్ క్లియర్!

-మొదటిపేజీ తరువాయి

చేపట్టడానికి అనుమతిస్తూ కేంద్రం గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసిన విషయం తెలిసిందే. జనగణన వచ్చే ఏడాది పూర్తి కానుంది. కొత్త జనాభా లెక్కల ఆధారంగా దేశ వ్యాప్తంగా లోక్ సభ, శాసనసభ స్థానాల పునర్వి భజన ప్రక్రియను ఎన్నికల సంఘం చేపట్టనుంది. రాజ్యాంగంలోని 170వ అధికర ణలోని సెక్షన్-15 ప్రకారం శాసనసభ స్థానాలను ఆంధ్ర ప్రదేశ్లో 175 నుంచి 225కు, తెలంగాణలో 119 నుంచి 134కు పెంచుతూ నియోజకవర్గాల పునర్విభజన చేపట్టా లని విభజన. చట్టం-2014లో సెక్షన్-26(1) ద్వారా ఎన్నికల సంఘానికి కేంద్రం నిర్దేశించింది.

## మహిళపై పచ్చ సైకోల అరాచకం

-మొదటిపేజీ తరువాయి

రెడ్‌బుక్ పేరిట మీరు నెలకొల్పిన దుష్ట సంప్రదాయంలో భాగంగా మీరు, మీ పార్టీ నాయకులు రాష్ట్రవ్యాప్తంగా చెలరేగిపోయి చేస్తున్న దుర్మార్గాలకు మహిళలు, యువతులు, బాలికలు ఇలా ఎందరో బలైపోతున్నారు. ఈ ఘటనతోపాటు, ఏడాదికాలంలో రాష్ట్రవ్యాప్తంగా మహిళలపై జరిగిన అన్యాయాలు, అఘాయిత్యాలను సీరియస్‌గా తీసుకోవాలని, చట్టప్రకారం కఠిన చర్యలు చేపట్టాలి' అని వైఎస్ జగన్ డిమాండ్ చేశారు.

## ఏడాది సంబురాల్లో కనిపించని కమలం

-మొదటిపేజీ తరువాయి

ఒక్కరంటే ఒక్కరు కూడా స్పందించలేదు. దీనివల్ల అనేకమంది మహిళలకు లబ్ధి జరుగుతోందని ఒక ప్రెస్ మీట్ గాని ఒక ప్రకటన గాని విడుదల చేయలేదు.అలాగే పింఛన్ల పెంపు, ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం వంటి వాటిపై కూటమి పాలకులు ఒకవైపు ప్రకటనలు చేస్తున్న బిజెపి పక్షాన ఎవరు నోరు ఎత్తటం లేదు. మరి దీన్ని ఎలా చూడాలి? ఏ విధంగా అర్థం చేసుకోవాలి అంటే రేపు ఏదైనా ప్రజల్లో అసంతృప్తి రగిలి అసంతృప్తి కారణంగా విమర్శలు చేస్తే మా తప్పులేదు అని తప్పించుకునే దారి బిజెపిలో కనిపిస్తోందా? లేకపోతే రేపు రాష్ట్ర ప్రభుత్వం అప్పులు చేస్తే దానికి మాకు సంబంధం లేదు మేము నిమిత్త మాత్రులం అని తప్పించుకునే దారి కనిపిస్తోందా అంటే అవునని అంటున్నారు పరిశీలకులు.కూటమి ప్రభుత్వంలో ఏం చేసినా అది మూడు పార్టీలకు వర్తిస్తుంది. రేపు ఓట్లు అడిగే విధానాన్ని పరిశీలిస్తే మూడు పార్టీల పరంగానే ప్రజల్లోకి వెళ్లాలి. మూడు పార్టీల పరంగానే ప్రజలను ఓట్లు అభ్యర్థించాలి. ఈ విషయంలో బిజెపి నాయకులు అనుసరిస్తున్న ధోరణి ప్రధానంగా చర్చగా మారింది. ఇది సరికాదని ప్రజల్లోకి రావాలనేది కూటమి పార్టీలకు చెందిన సీనియర్ నాయకులు సూచిస్తున్నారు. నిజానికి గత ఎన్నికల్లో విజయం ఎలా ఉన్నా వచ్చే ఎన్నికల నాటికి ఈ ఐదేళ్ల పాలనను చూసి మాత్రమే ప్రజలు ఓటేస్తారు తప్ప జగన్ పై విమర్శలు చేయడం ద్వారా ఓట్లు ఎంతవరకు పడతాయి అనేది చూడాలి.కాబట్టి మళ్ళీ ఎన్నికల్లో విజయం దక్కించుకోవాలన్నా.. మళ్లీ ఎన్నికల్లో మెజారిటీ ఓట్లు సాధించాలన్నా కూడా అందరూ కలిసికట్టుగా సంయుక్తంగా ప్రజల మధ్య ఉండడం ప్రజల సమస్యలు పట్టించుకోవడం ముఖ్యం. సంతృప్తిని కూడా అంచనా వేసుకోవడం వంటివి బిజెపి నాయకులు కూడా చేయాల్సిన అవసరం ఉందనేది పరిశీలకులు చెబుతున్న మాట. మరి కమల నాథులు ఏమంటారో చూడాలి.

## ఇప్పుడు కాకపోతే ఎప్పుడంటున్న జననేన ఎమ్మెల్యేలు

**ఏలూరు :** 24 అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో తిరుగులేని ఆధిపత్యాన్ని చూపించింది జనసేన. జిల్లాలోని ఆరు సీట్లలో పోటీ చేసి అన్ని చోట్ల విజయం సాధించి కంచుకోటగా నిలబడింది. అలాంటి జిల్లాలో పార్టీ అధినేత ఆశించిందొకటి.. ఎమ్మెల్యేలు చేస్తున్నదొకటి అన్నట్టుగా తయారైందట పరిస్థితి. ఇక్కడి నుంచి తొలిసారి ఎమ్మెల్యేలుగా ఎన్నికైన జనసేన నేతలు.. మళ్ళీ అవకాశం వస్తుందో లేదో? భవిష్యత్తు సంగతి మనకెందుకు, దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకుందామన్నట్టు ఆత్రంగా వ్యవహరిస్తున్నారట. గీత దాటుతూ? ఇప్పుడు కాకుంటే ఇంకెపుడు అన్నట్టుగా చేస్తున్న పనులు చూసి జనసేన నేతలే అవాక్కవుతున్నట్టు చెప్పుకుంటున్నారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా నుంచి తొలిసారి అసెంబ్లీకి వెళ్ళిన వారిలో నర్సాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్, పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, ఉంగుటూరు శాసనసభ్యుడు పత్సమట్ల ధర్మరాజు ఉన్నారు. ఇక సీనియర్ నాయకుల లిస్టులో భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు, నిడదవోలు ఎమ్మెల్యే కమ్ మంత్రి కందుల దుర్గేష్, తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ ఉన్నారు.సీనియర్ల సంగతి పక్కనపెడితే పోలవరం, నర్సాపురం, ఉంగుటూరు ఎమ్మెల్యేల అనుచరులు మాత్రం దున్నేస్తున్నారన్న టాక్ ఉంది జిల్లాలో. ఏ పనిచేయాలన్నా, ఏ కాంట్రాక్ట్ దక్కించుకోవాలన్నా, మద్యం వ్యాపారం చేయాలన్నా? షాడోలుగా మారిన ఎమ్మెల్యేల అనుచరగణానికి భారీగా ముడుపులు చెల్లించుకోవాల్సి వస్తున్నట్టు చెప్పుకుంటున్నారు. మంచా చెడా అన్నదాంతో సంబంధం లేదు. పని ఏదైనా సరే?? ఫిక్స్ చేసిన పర్సంటేజ్ ముట్టజెపితే చాలు?. పూర్తి స్థాయిలో సహకరిస్తారట. ఆయా నియోజకవర్గాల్లో ఇది ఓపెన్ టాక్ అంటున్నారు. నరసాపురంలో ఓఒం బొమ్మిడి నాయకర్ సోదరుడితో సహా మరికొంత మంది నేతలు ప్రతి

# పొట్టి శ్రీరాములు విద్యార్థులకు అడ్మిషన్లు కల్పించాలి

యూనివర్సిటీకి విసి,రిజిస్ట్రార్‌ను నియమించాలి

మురికి నీటి శుద్ధి కర్మాగారం పనులు త్వరితగతిన పూర్తి చెయ్యాలి

తూర్పులంకల్లో సారా బట్టీలను పూర్తిగా తొలగించి,పర్యాటక ప్రదేశంగా తీర్చిదిద్దాలి

రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల రూరల్ సమస్యలపై చొరవ తీసుకోవాలి..

డిసిసి అధ్యక్షుడు డాక్టర్ టీ.కే. విశ్వేశ్వరరెడ్డి డిమాండ్

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** రాజమహేంద్రవరం సిటీ, రూరల్ నియోజకవర్గాల నుంచి ఏడు సార్లు శాసనసభ్యుడిగా గోరంట్ల బుచ్చియ్య చౌదరి ప్రాతినిధ్యం వహించే అవకాశం రావడం చాలా గ్రేట్ అని తూర్పు గోదావరి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు టీకే విశ్వేశ్వరరెడ్డి పేర్కొన్నారు. ఆయన సామాజిక వర్గానికి చెందిన ఓటర్లు ఇక్కడ ఎక్కువగా లేక పోయినప్పటికీ ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారన్నారు. ఇదే ఆయన ఎమ్మెల్యేగా పనిచేయడం ఆఖరి సారిగా తాను భావిస్తున్నానని అన్నారు. ది రాజమండ్రి ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇప్పుడు తాను చెప్పే పనులన్నీ చేస్తే ఆయన పేరు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయానికి వెంటనే విసి, రిజిస్ట్రార్‌ను నియమించి అడ్మిషన్లు ప్రారంభించాలని, ఇప్పటికే జూన్ నెల 15వ తేదీ దాటిందని, హైదరాబాద్ పొట్టి శ్రీరాములు విశ్వ విద్యాలయంలో ఉన్న కోర్సులన్నింటిని ఇక్కడ కూడా ప్రవేశపెట్టి వెంటనే విద్యాశాఖా మంత్రి నారా లోకేష్‌తో మాట్లాడి అడ్మిషన్లు ప్రారంభించేలా చేయాల్సిన బాధ్యత ఆయనపైనే ఉందన్నారు. పురపాలక శాఖా మంత్రితో మాట్లాడుతూ చెత్త నుంచి విద్యుత్ తయారు చేసే కేంద్రాన్ని తేవాలని, కడప, కర్నూలు కంటే ఆ ప్రాజెక్టు అవసరం గోదావరి నది తీరంలో ఉన్న రాజమహేంద్రవరం నగరానికి ఎక్కువగా ఉందన్నారు. ఈ ప్రాజెక్టుకు రూరల్‌లో స్థలం ఇచ్చి



వెంటనే ప్రాజెక్టు పనులు ప్రారంభించేలా చూడాలన్నారు. 2027లో జరిగే గోదావరి పుష్కరాలను దృష్టిలో పెట్టుకుని నగరపాలకసంస్థకు వెంటనే ఎన్నికలు నిర్వహించేలా బాధ్యత తీసుకోవాలని సూచించారు. ఆ క్రెడిట్ కూడా ఆయనకే దక్కుతుందన్నారు. బొమ్మూరు పాలిటెక్నిక్ కాలేజీ స్థలం లేదా పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయానికి ఉన్న కొంత స్థలాన్ని సేకరిస్తే ప్రజల స్టేడియం కల నేరేవేరే అవకాశం ఉంటుందన్నారు. 10 నుంచి 12 ఎకరాలు స్థలం ఇస్తే ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ స్టేడియం నిర్మించడానికి సిద్ధంగా ఉందని, ప్రజల కలను నేరవేర్చడానికి ఆయన చొరవ తీసుకోవాలని కోరారు. హుకుంపేటలో నిర్మాణంలో ఉన్న మురికి నీటి శుద్ధి కర్మాగారం పనులు కూడా త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసారు. పిచ్చుకల్లంకను పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుతామని గోరంట్ల ఎమ్మెల్యే అయినప్పటి నుంచి చెబుతున్నారని, ఇప్పుడు పర్యాటక మంత్రిగా కందుల దుర్గేష్ ఉన్నారని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని వెంటనే కార్యాచరణ చేయాలని, 2027లో గోదావరి పుష్కరాలకు వచ్చే యాత్రీకులు అక్కడికి వెళ్లి ఆనందంగా గడిపేలా చేయడానికి అవకాశం ఉంటుందన్నారు. బొమ్మూరులో నిర్మాణం సైన్స్ సెంటర్‌ను వెంటనే ప్రారంభించాలని, వెంకటనగరం తూర్పు లంకల్లో సారా బట్టీలను పూర్తిగా తొలగించి విజయవాడ భవానీ ద్వీపం తరహాలో ఆ లంకలను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని కోరారు. సమావేశంలో సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్దుల్లా షరీఫ్, జిల్లా ఐఎన్టీయూసీ అధ్యక్షులు జేటీ రామారావు, పిసిసి కార్యదర్శిలు బెజవాడ రంగారావు, కిశోర్‌కుమార్ జ్కెన్, బత్తిన చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే అభివృద్ధి మానేసి విమర్శలు చేయించడం, నిందలు మోపడం మానుకోవాలి

- దళిత యువతికి అన్యాయం జరిగితే న్యాయం చేయమని అడగకూడదా?
- మీ భద్రత మా బాధ్యత అన్నారుగా ఇదేనా..
- పుష్కరాల అభివృద్ధిపై సమావేశంలో భరత్ రామ్ ను పిలవకుండా ఎలా వస్తారు
- టిడిపి నేతల విమర్శలకు వైసిపి నాయకులు ఆదినారాయణ, సాగర్ సురాధ

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** నగరాన్ని ఎన్నో రకాలుగా మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ అభివృద్ధి చేస్తే, వాటిని ప్రస్తుత ఎమ్మెల్యే కొనసాగించడం మానేసి విమర్శలు చేయడం, నిందలు మోపడం తగదని వైసిపి నాయకులు సప్పా ఆదినారాయణ, పులి సాగర్ విమర్శించారు. ఇంతవరకు రాజమం డ్రికి ప్రాతినిధ్యం వహించిన ప్రజా ప్రతినిధులందరూ తమ తమ స్థాయిల్లో అభివృద్ధి చేసారని, ఒకరి తర్వాత ఒకరు అభివృద్ధిని కొనసాగిస్తూ వచ్చారని వారు పేర్కొన్నారు. అయితే ప్రస్తుత ఎమ్మెల్యే అందుకు విరుద్ధంగా వ్యవహరించడం, భరత్ రాజమండ్రిని నాశనం చేసేశారని అనుయాయుల ద్వారా చెప్పించడం దారుణమని వారు పేర్కొన్నారు. స్థానిక ప్రెస్ క్లబ్ లో మంగళవారం ఉదయం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఇటీవల తెలుగుదేశం నాయకులు చేసిన విమర్శలకు వైసీపీ నేతలు కౌంటర్ ఇచ్చారు. రాజమండ్రి ఎమ్మెల్యే అనుచరుడు సత్యదేవ్ అనే వ్యక్తి, ఎస్సీ మైనర్ బాలికను మాయ మాటలతో లోబర్చుకుని గర్భవతిని చేయడమే కాకుండా 2024 డిసెంబర్‌లో ధవళేశ్వరంలోని ఒక ఆస్పత్రిలో ఆ బాలికకు 8వ నెలలో సిజేరియన్ చేసి బిడ్డను బయటకు తీయించి, ఆక్సిజన్ ఇవ్వకుండా బతికున్న శిశువును చంపేస్తే ఏం చర్యలు తీసుకున్నారని ఆదినారాయణ ప్రశ్నించారు. ఒక పసి బిడ్డను చంపే హక్కు ఎవరిచ్చారని, చట్ట పరంగా ఇది పెద్ద నేరం కాదా అని ఆయన నిలదీశారు. తనకు న్యాయం చేయాలని ఆ యువతి, ఆమె కుటుంబం తిరుగుతున్నా కేసు నమోదు చేయలేదని, చివరకు కలెక్టర్‌కి ఫిర్యాదు చేయడంతో పోలీసులు నిందితుడిని పిలిపించి పెళ్లి చేసుకోవాలని అతడికి వారం టైమిచ్చినప్పటికీ ఏ స్పందనా లేకపోవడంతో న్యాయం చేయమని కోరుతూ ఆ కుటుంబం మాజీ ఎంపీ భరత్ దగ్గరకు వచ్చిందని



ఆదినారాయణ వివరించారు. సామాన్యులకు ఈ ప్రభుత్వంలో న్యాయం జరగడం లేదని, తగిన న్యాయం చేయాలని భరత్ డిమాండ్ చేస్తే తప్పా అని ఆయన అడిగారు. గతంలో ఒక నర్సింగ్ విద్యార్థిని కూడా ఇక్కడ టీడీపీ నాయకుడి మోసానికి బలై చనిపోయిందని, దానిపై కూడా భరత్ ఆందోళన చేసిన ఫలితంగా ప్రభుత్వం స్పందించి కొంతవరకు న్యాయం చేసిందని ఆదినారాయణ గుర్తుచేశారు. ఇప్పుడు ఈ యువతికి అన్యాయం జరిగిన విషయం తెల్సిన వెంటనే ఇద్దరికీ పెళ్లి చేసి ఉంటె కేసుల దాకా వెళ్లడం, విమర్శలు ఎదుర్కోవడం ఉండేది కాదు కదా అని ఆయన అన్నారు. అధికారంలో ఉండికూడా చేయలేకపోతే ఎలా అని ఆయన ప్రశ్నించారు. ఇక అభివృద్ధికి సంబంధించి పుష్కరాల రేవు, దేవీచౌక్ లో వేసిన రాళ్ళూ కుంగిపోతే భరత్ ని నిందించడం శోచనీయమని వారు పేర్కొన్నారు. ప్రజాప్రతినిధిగా చెప్పి, రోడ్డు వేయించడం వరకు భరత్ బాధ్యత ఒకవేళ తేడాలుంటే మీరు అధికారంలోకి వచ్చారు కనుక కాంట్రాక్టర్, అధికారులను పిలిచి వివరణ కోరడం చర్యలు తీసుకోవడం చేయాలి తప్ప భరత్ పై అబాండాలు వేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఒకరి హయాంలో చేసిన అభివృద్ధిని తర్వాత వచ్చినవాళు కొనసాగిస్తూ వెళ్ళాలి, కొత్తవి కూడా చేసుకోవాలి కానీ, మనకు పేరు రావాలంటే గతంలో చేసిన వాటిని మధ్యలో ఆపేయడం, నిర్వహణ సరిగ్గా చేయకుండా చేయడం దారుణమని అన్నారు. ఇలాంటి విధానం వలన రాజమండ్రి ఎలా అభివృద్ధి అవుతుందని వారు పేర్కొన్నారు. పరిసర ప్రాంతాల నుంచి వచ్చినవాళ్లు రాజమండ్రి ఇంతలా మారిందా అనేవిధంగా భరత్ అభివృద్ధి చేసారు కనుకే చెప్పుకుంటున్నామని అన్నారు. చెత్తపన్ను వసూలు చేసారని విమర్శించి తీసెయ్యడం బానే ఉందికానీ రాజమండ్రిలో ఎక్కడబడితే అక్కడ చెత్తతో దారుణంగా తయారైన విషయం కూడా గుర్తించాలి కూడా అని అన్నారు. ఇదివరకటి మాదిరిగా ఇంటికి వచ్చి, సైరన్ వేసి తుక్కు తీసుకెళ్లడం అన్నిచోట్లా ఇప్పుడు జరగడం లేదన్నారు. ప్రతిపక్షంగా విమర్శలు చేయడం సహజమని, ఒకవేళ ఏదినిజం కాకపోతే ఖండించండి, వివరణ ఇవ్వండి అంతేకాని ఎదురుదాడి చేయడం తగదని పేర్కొన్నారు. గతంలో జరిగిన పుష్కరాల్లో అందరిని పిలిచి చర్చించి నిర్ణయాలు తీసుకుని అమలు చేసారని , ఇప్పుడు కూడా అలా చేయాలన్నారు. కొందరిని పిలిచి , కొందరిని వదిలేస్తే ఎలాగని అన్నారు. పిలవకుండా భరత్ ఎలా వస్తారని, మీ ఆధ్వర్యంలో జరిగిన మీటింగ్ కనుక పిలవలేదు, పిలిస్తే వచ్చేవారు కదా, గతంలో జరిగిన ఓ మీటింగ్ కి పిలిస్తే వెళ్లారు కదా, ఇపుడు మీరు పిలవలేదు అందుకే రాలేదు అని అదినారాయణ పేర్కొన్నారు. ఏది బడితే అది మాట్లేడేయవచ్చు, బురద జల్లెయవచ్చు అనుకుంటే ఎలాగన్నారు. వాలంటీర్స్ వింగ్ అధ్యక్షురాలు అనంత లక్ష్మి మాట్లాడుతూ ఒక దళిత అమ్మాయికి అన్యాయం జరిగితే, అదికూడా ఆమె వచ్చి తన బాధను చెప్పుకుంటే, అండగా నిలబడి న్యాయం జరిగేలా చూస్తానని భరత్ చెబితే తప్పేమిటని ప్రశ్నించారు. అన్యాయం చేసిన వ్యక్తితో పెళ్లి జరిపించమని సదరు యువతి కోరుకుందని, అదే నెరవేర్చమని అంటున్నాం తప్ప శిక్ష వేసేయాలి, అతడిని జైల్లో పెట్టాలని అనడం లేదే అని ఆమె పేర్కొన్నారు. అధికారంలో ఉండగా అభివృద్ధి చేసి చూపించడమే కాకుండా ఇప్పుడు ప్రతిపక్షంలో కూడా ప్రజలకు ఎక్కడైనా అన్యాయం జరిగితే అండగా నిలబడే నాయకుడిగా భరత్ ఉన్నారని ఆమె పేర్కొన్నారు. ప్రతిపక్షంగా మీ తప్పులను ఎత్తిచూపినందుకు సరిదిద్దుకోవాలె గానీ, వ్యక్తిగతంగా దూషించడం, బురదజల్లడం సమంజసం కాదని అన్నారు. పులి సాగర్ మాట్లాడుతూ ఒక దళిత యువతికి అన్యాయం జరిగిందని అడుగుతుంటే న్యాయం చేయకపోవడం దారుణమన్నారు. మీ భద్రత మా బాధ్యత అంటూ ఊరంతా ఫ్లెక్సీలు పెట్టారు తప్ప ఆచరణలో చూపిస్తున్నారా అని ప్రశ్నించారు. అన్యాయానికి గురైన దళిత యువతికి ఏరకమైన భద్రత కల్పించారని ఆయన ప్రశ్నించారు. తప్పు చేసినవారిని సస్పెండ్ చేస్తామని గొప్పగా చెబుతున్నారని, అయితే అదే వ్యక్తికీ బర్త్ డే పార్టీ జరిపించడం ఏమిటని ప్రశ్నించారు. గంజాయి కేసులో ఉన్న వ్యక్తిని సస్పెన్షన్ చేయడం అంటే ఇదేనా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి సిటీ ఎస్సీ సెల్ అధ్యక్షులు తిరగాటి దుర్గ, సోషల్ మీడియా అధ్యక్షులు రేగుళ్ల నాని, వార్డ్ ఇంచార్జ్ మునీశ్వర్, వైసీపీ నేతలు అనురాధ, కృష్ణవేణి, శ్యామ్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.,

## మీడియా నిష్పక్షపాతంగా వ్యవహరించాలి- కంటే.

ప్రెస్ క్లబ్ కు సాంకేతిక పరికరాలు అందజేసిన కంటే.

**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** మీడియా పార్టీలకు కుల మతాలకు అతీతంగా నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలని వైఎస్ఆర్సిపి నాయకులు కంటే వినయ్ తేజ నక్కా రాంబాబు కళ్యాణం రాంబాబు అన్నారు. మంగళవారం కోరుకొండ మండల వైయస్సార్సీపి కుటుంబసభ్యులు కోరుకొండ ప్రెస్ క్లబ్ కు 70వేల రూపాయలు విలువచేసే సాంకేతిక పరికరాలను ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కుంచె నరసింహారావుకు అందజేశారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్సీపీ నాయకులు మాట్లాడుతూ మీడియా నిష్పక్షపాతంగా ప్రజా సమస్యలపై గళమెత్తు తూ, అధికార ప్రతిపక్ష పార్టీలను, అధికారులను అక్రమాలపై నిలదీసి, నిగ్గు తేల్చాలన్నారు. ఇటీవల బూరుగుపూడి గ్రామానికి చెందిన పురోహితుడు పై జనసేన పార్టీ కార్యకర్త ఎమ్మెల్యే సమక్షంలోనే



దుర్భాషలాడుతూ, పలుమార్లు కుర్చీలు ఎత్తడం వంటి సంస్కృతి మంచిది కాదన్నారు. దీనిని వెలుగులోకి తీసుకురాని మీడియా అదే కార్యకర్త వైద్య పరీక్షలు చేయించుకుంటే ఆకాశానికి ఎత్తుతూ వార్తలు రాయడం పట్ల మీడియా పునః సమీక్షించు కోవాలని హితువు పలికారు. ఇకనైనా మీడియా విలువలతో కూడిన వార్త లు ప్రచురించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ నాయకులు చాటపర్తి దుర్గారావు, సూరిశెట్టి కుటుంబరావు, పెనుగుల ప్రకాష్, చొంగ వెంకటేశ్వర రావు, గడ్డం విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పురందేశ్వరి దృష్టికి ఆయిల్ ఫామ్ రైతుల సమస్యలు

- గన్ని కృష్ణ సారథ్యంలో కలిసిన రైతులు

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** జిల్లాలో ఆయిల్ ఫామ్ రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ సారథ్యంలో ఆయిల్ ఫామ్ రైతులు పార్లమెంట్ సభ్యురాలు దగ్గుబాటి పురందేశ్వరిని కలిశారు. ముందుగా పార్లమెంట్ సభ్యుల డెలిగేషన్ లో యూరప్



పర్యటన విజయవంతంగా పూర్తి చేసి తీవ్రవాదం పై భారత్ వైఖరిని ఘనంగా వివరించి నగరానికి తిరిగి వచ్చిన పురందేశ్వరిని గన్ని అభినందించారు. ఆంధ్రుల ఆరాధ్య దైవం అన్న నందమూరి తారకరామారావు ప్రియపుత్రిక దగ్గుబాటి పురంధేశ్వరిని జిల్లా ఆయిల్ పామ్ రైతులతో కలిసి ఆయిల్ పామ్ రైతుల సమస్యలను వివరించడం జరిగింది. దీనికి ఆమె సానుకూలంగా స్పందించి రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## బట్టు వారి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న బత్తులవెంకటలక్ష్మి



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పు గోదావరి జిల్లా సీతానగరం మండలం బొబ్బిల్లంక గ్రామంలో ఘనంగా జరిగిన బట్టు వారి జన్మదిన వేడుకల్లో జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు స్టేట్ కమిటీ కోఆర్డినేటర్ బత్తుల వెంకట లక్ష్మి పాల్గొని, చి. దేవరాయ్ ను ఆశీర్వదించి ఆత్మీయంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ డి ఏ కూటమి నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు.

## పురుషోత్తపట్నం ఎస్.సి.పేటలో వెలగని వీధి దీపాలు

**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పు గోదావరి జిల్లా సీతానగరం మండలం పురుషోత్తపట్నం గ్రామంలోని ఎస్సీ పేటలో కొన్ని దినాలనుండి వీధి దీపాలు వెలుగ ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు, వర్షాలు కురుస్తుండడంతో రాత్రి వేళలో పాములు స్వైర విహారం చేస్తున్నాయి. రాత్రిళ్ళు ఆరు బయట తిరగాలంటే ప్రజలు భయపడుతున్నారు. పంచాయితీ అధికారులు పట్టించుకుని వీధి దీపాలు వెలిగించాలని ఎస్ సి పేట ప్రజలు కోరుతున్నారు.

## అంతర్ రాష్ట్ర నేరగాడు కాళ్ళ అరెస్ట్- ఎస్సై నాగరాజు.

ఉదయ భాస్కర్, ప్రసాద్‌లను ప్రసంసించిన డీఎస్పీ శ్రీకాంత్.




**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ కర్ణాటక రాష్ట్రాల్లో పలు నేరాల్లో ముద్దాయిగా ఉండి పోలీసులు కోర్టులను బురిడీ కొట్టించి యదేచ్ఛగా సంచరిస్తున్న అంతర్ రాష్ట్రాల నేరస్థుడు కాళ్ళ నరేష్ ను కోరుకొండ ఎస్సై నాగరాజు ఆధ్వర్యంలో సిబ్బంది సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి మంగళవారం సాయంత్రం చాకచక్యంగా పట్టుకున్నందుకు రాజమహేంద్రవరం ఉత్తర మండల డిఎస్పి వై శ్రీకాంత్ సిబ్బందిని ప్రశంసించారు. మంగళవారం డిఎస్పి శ్రీకాంత్ మాట్లాడుతూ కాళ్ళ నరేష్ తదితరులు ఇటీవల కోరుకొండలో గంజాయి కేసులో ముద్దాయిలుగా ఉన్నారన్నారు. నరేష్ పై ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లో పలు కేసులు ఉన్నాయని, కేసులపై కోర్టు వాయిదాలకు హాజరు కాకపోవడంతో అరెస్టు వారెంట్లు ఉన్నాయని, వీటి అన్నిటిని తప్పించుకుంటూ తిరుగుతున్నాడన్నారు. ముద్దాయిపై నర్సీపట్నంలో గంజాయి రవాణా చేస్తుండగా పోలీసులు అరెస్టు చేసిన కేసు కూడా ఉందన్నారు. కోరుకొండ ఎస్సై నాగరాజు ఆధ్వర్యంలో సిబ్బంది వై ఉదయ భాస్కర్, ఎస్ ఆర్ వి డి ప్రసాద్ పోలీస్ సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి ముద్దాయి కదలికలపై నిఘా ఉంచి, చాకచక్యంగా పట్టుకున్నందుకు వారిని డీఎస్పీ శ్రీకాంత్, సీఐ సత్య కిషోర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ శ్రీకాంత్, ఎస్ఐ నాగరాజు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 7వవార్డులో అంగన్వాడి పిలుస్తోంది

- కుక్కర్లు,గ్యాస్ స్టవ్ లు అందజేత



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** అంగన్వాడి పిలుస్తోంది కార్యక్రమాన్ని రాజమహేంద్రవరం స్థానిక 7వ వార్డు తెలుగుదేశం కార్యాలయం వద్ద చేపట్టారు.సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాసు ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో 7వవార్డు తెలుగు దేశం ఇంచార్జి కారిమిల్లి విజయశేఖర్,వార్డు టిడిపి ప్రెసిడెంట్ సయ్యద్ అప్సరి, టిడిపి నాయకులు డాక్టర్ బి కిరణ్ బాబు, ఐసిడిఎస్ సూపర్ వైజర్ వి నాగవేణి, అంగన్వాడి కార్యకర్తలు కృష్ణవేణి, అమ్మణి, ప్రియాంక, రెహానా, ఆర్పీ దేవి, గాయత్రీ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా అంగన్వాడి ప్రాముఖ్యత, గర్భిణిలు, బాలింతల సేవలను వివరించారు. అలాగే కూటమి ప్రభుత్వం అందించిన గ్యాస్ స్టవ్ లు,కుక్కర్లు,ఫ్రీ స్కూల్ బుక్స్ అందించారు.

# పహల్గాం ఉగ్ర దాడులను అన్ని దేశాలు ఖండించాయి

## అఖిల పక్ష బృందాలు వెళ్లిన అన్ని దేశాలు భారతదేశానికి మద్దతు తెలిపాయి

## పాత్రికేయ సమావేశంలో వెల్లడించిన ఎంపీ హరీష్ బాలయోగి




**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్ :** కాశ్మీర్ లోని పహల్గాం ఉగ్ర దాడులను అన్ని దేశాలు ఖండించాయని అమలాపురం పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ బాలయోగి తెలిపారు. అమెరికా, పనామా, గయానా, బ్రెజిల్,కొలంబియా దేశాలకు అఖిల పక్ష ప్రతినిధుల బృందంలో సభ్యునిగా పర్యటన అనంతరం అమలాపురం తిరిగి వచ్చిన హరీష్ నేడు సత్యనారాయణ గార్డెన్స్ లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అఖిల పక్ష బృందాలు వెళ్లిన దేశాలన్నీ భారతదేశానికే మద్దతు తెలిపాయని చెప్పారు.పాకిస్థాన్ ఉగ్రవాద చర్యలు ఎండగట్టేందుకు విదేశీ బృందంలోని సభ్యుడైన ఎంపీ గంటి హరీష్ బాలయోగి బృందం ఆదివారం న్యూయార్క్ నగరం చేరుకున్నారని తెలిపారు.డాక్టర్ శశి థరూర్ నేతృత్వంలోని ఈ బృందం 11 సెప్టెంబరు 2001లో, అల్ ఖైదా ఉగ్రవాద సంస్థ అమెరికా సంయుక్త రాష్ట్రాల ముఖ్యమైన ప్రభుత్వ, వాణిజ్య స్థానాలపై చేసిన దాడులలో ప్రాణాలు కోల్పోయిన వారి స్మారక చిహ్నాన్ని మరియు మ్యూజియం ను సందర్శించి స్మారక చిహ్నం వద్ద నివాళులు అర్పించారన్నారు. న్యూయార్కు పర్యటన ముగించుకుని గయానా దేశం చేరుకున్న విదేశీ అఖిల పక్ష బృందానికి ఆ దేశంలో నివసించే భారతీయులు ఘనంగా స్వాగతం పలికరన్నారుహరీష్ బాలయోగి తెలిపారు. ఈ సందర్భంగా హరీష్ మాట్లాడుతూ భారత ఎంపీల ప్రతినిధి బృందం గయానా మాజీ అధ్యక్షుడు (2000-2012) మరియు ప్రస్తుత ఉపాధ్యక్షుడు భరత్ జగ్దియోతో అధ్యక్ష భవనంలో అద్భుతమైన సమావేశం జరిగినట్లు తెలిపారు.ఇటీవలి సంఘటనల నేపథ్యంలో భారతదేశం యొక్క ఆందోళనల పట్ల ఆయన బలమైన సానుభూతి వ్యక్తం చేశారన్నారు. పనామా దేశ అధ్యక్షుడు జోస్ రౌలి ములినో తో అఖిల పక్ష బృందం సమావేశమైనట్లు బృంద సభ్యులు హరీష్ తెలిపారు. ఈ సమావేశంలో ఇటీవల పాకిస్తాన్ ఉగ్రవాదులు కాశ్మీర్ లోని పహల్గాం లో జరిపిన మరణకాండ గూర్చి అలాగే ఆపరేషన్ సింధూర్ గూర్చి ములినో కు వివరించినట్లు చెప్పారు.ఉగ్రవాదంపై భారతదేశం తీసుకున్న స్పష్టమైన,నైతికమైన నిర్ణయానికి పనామా దేశ ప్రభుత్వం స్పందన ప్రశంసనీయమైనదని తెలిపారు.ఉగ్రవాదాన్ని ఖండిస్తూ దేశ,ప్రపంచ దేశాల భద్రత కోసం భారతదేశం తీసుకుంటున్న చర్యలకు అధ్యక్షుడు ములినో సంపూర్ణ మద్దతు ప్రకటించారని హరీష్ తెలిపారు. ఉగ్రవాదం పై పోరులో అమెరికా సంయుక్త రాష్ట్రాల మద్దతు భారతదేశానికి ఉందని ఉగ్రవాదం పై పోరులో దేశ వాణిని వినిపించేందుకు అమెరికా ఉపాధ్యక్షుడు జేమ్స్ డేవిడ్ వాన్స్ తో భేటీలో ఈ విషయాన్ని ప్రకటించినట్లు చెప్పారు. ఆపరేషన్ సింధూర్ ను గూర్చి పూర్తిగా ప్రత్యక్షంగా వివరించడం జరిగిందన్నారు. ఎందుకు ఎదురు దాడి చేయాల్సి వచ్చిందో అక్కడి సెనేటర్స్ కు కూడా తెలిపినట్లు చెప్పారు.అమెరికా దేశ మద్దతు పూర్తిగా భారత దేశానికి ఉంటుందని డేవిడ్ వాన్స్ స్పష్టంగా తెలిపారని హరీష్ తెలిపారు.అలాగే కొలంబియా దేశం వెళ్ళినప్పుడు ఆ దేశ ప్రతినిధులకు పాకిస్థాన్ ఉగ్రవాదులు దాడి చేసిన విధానాన్ని వివరించామని పహల్గాం లో 26 మందిని ఏ విధంగా పొట్టనపెటు ్టకున్నారో వివరించామన్నారు.అనంతరం ఎదురు దాడి చేయాల్సిన పరిస్థితితులను తెలిపామన్నారు. కొలంబియా దేశ ప్రభుత్వం పాకిస్థాన్ లో మరణించిన వారికి సోషల్ మీడియా వేదికగా సంతాపం తెలిపిన పోస్ట్ ను ఉపసంహరించుకుందని కొలంబియా దేశం మనకు మద్దతు అని తెలియజేయడానికి ఇది ఒక ఉదాహరణ అని ఎంపీ హరీష్ బాలయోగి పేర్కొన్నారు.

### రాయవరం లో మండల పాస్టర్స్ సర్వసభ్య సమావేశం



**రాయవరం,విశ్వంవాయిస్ న్యూస్,రిపోర్టర్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మండల కేంద్రమైన రాయవరంలో మంగళవారం మండల పాస్టర్స్ ఫెలోషిప్ సర్వసభ్య సమావేశం గ్రామంలోని స్వర్గీయ పాస్టర్ చార్లెస్ పిన్ని సతీమణి బేబీ రాణి ఆధ్వర్యంలో బేతేలు ప్రార్థన మందిరంనందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాయవరం మండల పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు సాల్మన్ రాజు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు, ఫెలోషిప్ సెక్రటరీ ఎం ప్రభావ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కమిటీ సభ్యులుగా ఎన్నికైన దైవజనులు, మండపేట నియోజకవర్గ రీజనల్ పాస్టర్స్ ఫెలోషిప్ సభ్యులుగా ఎన్నికైన దైవజనులు, మండలంలోని పాస్టర్స్ ఫెలోషిప్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫెలోషిప్ అధ్యక్షులు జె.సాల్మన్ రాజు మాట్లాడుతూ..ఐక్యతతోనే అభివృద్ధి సాధించగలం అనే విషయాన్ని గుర్తించి నియోజకవర్గంలోని క్రిస్టియన్ మైనార్టీలు అంతా ఒకటి కావాల్సిన అవసరం ఉందన్నారు. మండలంలోని ఫెలోషిప్ అభివృద్ధిపై చర్చించి పలు తీర్మానాలు చేశారు. అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అడ్వైజర్ గా బిషప్ డా.ఐ.ప్రభుదాసు వెదురుపాక, రెవ.డా.జె సాల్మన్ రాజు చెల్లూరు, రెవ.డాక్టర్ టి లూథర్ పాల్ పసలపూడి,జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ గా రెవ.ఎన్. ఫిలిప్ సోమేశ్వరం,మండపేట నియోజకవర్గ రీజినల్ కమిటీ చైర్మన్ గా రెవ.డా.కె.సోమశేఖర్ సోమేశ్వరం,ట్రెజరర్ గా రెవరెండ్ బి.సత్యదాస్ కూర్మాపురం,ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా రెవ.జి.అనిల్ కుమార్ రాయవరం, ఎంపికైన సందర్భంగా రాయవరం పాస్టర్ ఫెలోషిప్ పూలమాలలు వేసి దుశాలువాలతో సత్కారించారు. జూన్ నెలలో రెవ.డాక్టర్ జె సాల్మన్ రాజు,రెవ యం. ప్రభావ్ కుమార్ ఏర్పాటుచేసిన బహుమతిని డ్రాలో గెలుపొందిన కూర్మాపురం గ్రామానికి చెందిన దైవజనులు వి.స్టీఫెన్ రాజు కు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సర్వసభ్య సమావేశానికి విచ్చేసిన దైవజనులందరికి భోజన సదుపాయాలను ఏర్పాటుచేసిన సిహెచ్ బీబీ రాణి, రెవ.సిహెచ్ సురేష్ కుటుంబానికి రాయవరం మండల పాస్టర్స్ ఫెలోషిప్ సభ్యులు, సంఘసభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

### అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన కొత్తపేట డిఎస్పి సుంకర మురళీమోహన్



**కొత్తపేట, జూన్ 17.విశ్వం వాయిస్ న్యూస్.** కొత్తపేట మండలం అవిడి గ్రామ దేవత శ్రీ కట్వలాంబికా అమ్మవారి జాతర,తీర్థ మహోత్సవాలు ఘనంగా జరిగాయి.దేవాదాయ ధర్మాదాయ శాఖ సారధ్యంలో గ్రామస్తులు ఆధ్వర్యంలో జాతర తీర్థ మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం నాడు చిన్న జాగారం,సోమవారం రాత్రి పెద్దజాగరం, మంగళవారం నాడు తీర్థం ఘనంగా నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన కొత్తపేట డిఎస్పి సుంకర మురళీ మోహన్, రావులపాలెం రూరల్ సీఐ విద్యాసాగర్, కొత్తపేట సురేంద్ర, ఆత్రేయపురం ఎస్ఐ రాము, కొత్తపేట ఏఎస్ఐ కృష్ణ, మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

### జగన్‌ను కలిసిన జగన్ వీరాభిమాని

**ఓడలరేవు వైయస్సార్సీపి సీనియర్ నాయకుడు...**

**పెచ్చెట్టి బాబ్జి.**



**అల్లవరం విశ్వం వాయిస్ న్యూస్:** అంబేద్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలం ఓడలరేవు గ్రామానికి చెందిన పెచ్చెట్టి వెంకటేశ్వరరావు (బాబ్జీ), ఆంధ్రప్రదేశ్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ ని మంగళవారం తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో, అమలాపురం వైఎస్ఆర్సిపి నాయకులు ఒంటెద్దు వెంకన్న నాయుడు సమక్షంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. బాబ్జీ మాట్లాడుతూ జగన్ ను కలవడం నా చిరకాల వాంఛ, పూర్వజన్మ సుకృతం అని , ఎప్పటి నుండో ఉన్న నా కోరిక తీర్చిన వెంకన్నాయుడు కి బాబ్జీ కృతజ్ఞతలు తెలిపారు.ప్రాణం ఉన్నంత వరకు జగన్ వెంటే ఉంటాను అని, జగన్ తనతో చాలా ఆప్యాయం గా మాట్లాడారని బాబ్జి తెలిపారు. జగన్ వ్యక్తిత్వానికి ఈ రాష్ట్రం లో ఎవరు సాటి రారని కొనియాడారు . జగన్ ను కలిసిన బాబ్జి ఆనందానికి అవధులు లేకుండా పోయింది.

# నా జీవితం ప్రజా సేవకే అంకితం

**పేదరికంపై నిరంతర పోరాటం.. పేదరికం చదువుకు అడ్డుకారాదు**

**పాలకునిగా కాదు.. సేవకునిగా పనిచేస్తా.. పండుగలా మంత్రి సుభాష్ జన్మదిన వేడుకలు**

**63 మంది పేద విద్యార్థులను దత్తత తీసుకున్న మంత్రి సుభాష్**

**పెద్ద ఎత్తున తరలి వచ్చిన అధికారులు,కూటమి పార్టీ నాయకులు,ప్రజలు**



**రామచంద్రపురం నియోజకవర్గం విశ్వం వాయిస్ న్యూస్ :-ద్రాక్షారామ :-** నా ఈజీవితం ప్రజా సేవకే అంకితం.పాలకునిగా కాకుండా సేవకునిగా ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తానని,పేదరికంపై నిరంతరం పోరాటం చేస్తానని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. మంగళవారం మంత్రి సుభాస్ జన్మదిన వేడుకలు వెంకటయ పాలెంలోని పేపకాయల బాబ్జి కళ్యాణ మండపంలో పండుగలా నిర్వహించారు.రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున కూటమి పార్టీ నాయకులు, అధికారులు,కార్యకర్తలు, అభిమానులు తరలి వచ్చి అభినందనలు తెలియజేశారు. ఉదయం నుంచి సాయం త్రం వరకు పెద్ద ఎత్తున తరలివచ్చి తన అభిమాన నాయకుడికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ తన పట్ల ప్రేమాభిమానాలు చూపించి శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి హోదా తనకు అలంకారం కాదని, ప్రజలకు సేవ చేసుకొనే గొప్ప అవకాశంగా భావిస్తున్నాను అన్నారు. పేదలకు సేవ చేసుకునే అవకాశం కల్పించిన సీఎం చంద్రబాబు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,మంత్రి నారా లోకేష్ కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. తనను గెలిపించిన నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకుంటానన్నారు. రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకు పి 4 కార్యక్రమం ప్రవేశ పెట్టిన సీఎం ఆశయం మేరకు 63 మంది పిల్లలను దత్తత తీసుకొని,ఉన్నత చదువులు చదివించి పేదరిక నిర్మూలనకు కృషి చేస్తానని నిండు సభలో ప్రకటించారు.పేదరికం వల్ల ఏ ఒక్కరు చదువు ఆగకూడదని,తన పిలుపుకు స్పందించి పేద విద్యార్థుల చదువు కోసం దాతలు రూ.20 లక్షల రూపాయలు విరాళం అందించడం ఆనందకరమన్నారు. పేదరికం నిర్మూలన, నిరుద్యోగం నిర్మూలను, ఉపాధి కల్పన తన లక్ష్యమన్నారు.తన జన్మదిన పురస్కరించుకొని 63 మంది విద్యార్థులను దత్తత తీసుకొని వారికి ఉద్యోగం వచ్చేవరకు చదివిస్తామన్నారు. రామచంద్రపురం నియోజవర్గంలో హృదయ సంబంధిత హాస్పిటల్ నిర్మాణం కోసం ఉప్పు మిల్లి గ్రామానికి చెందిన యాళ్ల కుటుంబ సభ్యులు సుమారు 50 లక్షల విలువచేసే 50 సెంట్లు స్థలం దానం ఇవ్వడం సంతోషకరమన్నారు. అలాగే 8 మందికి బడ్డీ కొట్లు,ఇద్దరు నిరుపేదలకు ఇల్లు కట్టించే బాధ్యత, ఎనిమిదిమందికి హార్ట్ ఆపరేషన్లు చేయించేందుకు నిర్ణయం తీసుకున్నాను అన్నారు. తనను అత్యధిక మెజార్టీతో గెలిపించిన ప్రజల రుణం తీర్చుకునేలా భవిష్యత్తు ప్రణాళిక చేపట్టానన్నారు.అలాగే రామచంద్రపురం శిరోముండనం బాధితుడుకి కుల సర్టిఫికెట్ ఇప్పించామని, అలాగే ఇల్లు కట్టించి ఇస్తామన్నారు.సిఎస్ఆర్ నిధులతో త్వరలో రామచంద్రపురంలో అత్యాధునిక సౌకర్యాలతో ఆసుపత్రి నిర్మాణం చేపడతామన్నారు. సమాజ సేవలో,సమాజ హితం కోరుతూ ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు.ప్రజా సేవకే తన జీవితం అంకితమని వెల్లడించారు. అనంతరం దత్తత తీసుకున్న పిల్లల సమక్షంలో మంత్రి సుభాష్ కేకు కోసి పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### కేంద్ర ప్రభుత్వం కులగనన నిర్వహించాలి

**ఎమ్. ఎల్. సి కుడుపూడి.**



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్** కేంద్ర ప్రభుత్వం జన గణన మాత్రమే చేపట్టడం జరిగిందని. కులగణనను కూడా నిర్వహించాలని ఎమ్మెల్సీ. ఉభయ రాష్ట్రాల శెట్టిబలిజ మహానాడు కన్వీనర్ కుడిపూడి సూర్యనారాయణ రావు అన్నారు. తమిళనాడులో పెరియర్ రామస్వామి. కాన్షిరం పోరాట ఫలితమే కారణంగా ప్రధాన రిజర్వేషన్ గా మారిన కులగనన ను మూలన పెట్టడం రాజ్యాంగ ద్రోహం అని అన్నారు. మద్రాస్ హైకోర్టు. సుప్రీంకోర్టు. కులగనన అంశంపై ఇచ్చిన తీర్పును నేడు అమలు చేయకుండా అగ్రకుల నియంత్రత్వ పాలన సాగిస్తుందనిఅన్నారు ఎలక్ట్రానిక్ మీడియా 121 న్యూస్ ఛానల్లో 106 మంది అగ్రకులాల వారు ఆక్రమించుగా ఎస్సీ ఎస్టీ కులాలవారు ఒక్కరు లేరని అన్నారు.2006 పార్లమెంటరీ కమిటీ ఢిల్లీ యూనివర్సిటీలో1700 పోస్టులకు గాను 79 మంది( కేవలం ఐదు శాతం ) ఓబీసీలు మాత్రమే ఉన్నారని అన్నారు. యు పి ఎస్ సి చైర్మన్ గాని. వైస్ కౌన్సిలర్ గానీ. రైల్వే రిక్రూట్మెంట్ స్టాఫ్ సెలక్షన్ లో గాని ఓబీసీలు ఒక్క శాతం కూడా లేరని లేరని అన్నారు. ఓబీసీలకు ఉద్యోగాలు దక్కాలంటే కులగనన ఒక్కటే మార్గమని. తక్షణం కేంద్ర. రాష్ట్ర ప్రభుత్వాలు కులగణన నిర్వహించాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర బీసీ మహానాడు కన్వీనర్ పిల్లి సుబ్రహ్మణ్యం. రాష్ట్ర నాయకులు . మట్టపర్తి నాగేంద్ర. కుడిపూడి త్రినాధరావు. దండుమేను రూపేష్.ముంగర ప్రసాద్ కుడిపూడి అప్పారావు. కట్టోజు రాము తదితరులు పాల్గొన్నారు.

### పవిత్రపుణ్యక్షేత్రమైన వాడపల్లి ఏడు శనివారాల వెంకన్నపై దుష్ప్రచారం తగదు పాలూరి



**కొత్తపేట జూన్ 17. విశ్వం వాయిస్ న్యూస్ :** ఏపిలో ప్రసిద్ధిగాంచిన కోనసీమ తిరుపతి వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయానికి భక్తులు దేశవిదేశాలనుండి,ఇతర రాష్ట్రాలనుండి లక్షలాదిమంది భక్తులు వచ్చి వారి కోరినకోర్కెలు తీర్చేస్వామని భక్తులువచ్చి స్వామిదర్శనం చేసుకొని తీర్థప్రసాదాలు స్వీకరిస్తున్నారు అని రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు పాలూరి సత్యానందం అన్నారు.కూటమి ప్రభుత్వం వచ్చాక కొత్తపేట శాసనసభ్యులు బండారు సత్యానందరావు భక్తులు లక్షల్లో రావడంతో భక్తులకు ఏవిధమైన అసౌకర్యాలు కలగకుండా నిత్తాన్నదానం, నిత్యం ఆఆలయంపై దృష్టి పెట్టి వివిదరకాల అభివృద్ధికి సహకరిస్తున్నారు. పవిత్రపుణ్యక్షేత్రమైన వాడపల్లి ఆలయంపై కొంతమంది నాయకులు రాజకీయాలుచేస్తు నకిలీలు దుష్ప్రాచార వార్తలు సామాజికమాధ్యమాల్లో పెడుతున్న విషయం అందరకీ తెలిసిందే.అయితే కాలం ఎవ్వర్నివదలదు, భగవంతునిపై అవాకులు చవాకులు పేలుతున్నవార్ని శక్తివంతుడైన వెంకన్న వదలడని పాలూరి హెచ్చరించారు. ఇంత విశిష్ట మైన దేవాలయం మన కోనసీమ లో ఉండటం ప్రతీ హిందువు ఆనందించవలసిన విషయం అని సత్యానందం అన్నారు. ఆలయ విశిష్టత, అభివృద్ధి ఓర్వలేక హిందూ వ్యతిరేకులు దుష్ప్రచారం లో ముందు ఉంటున్నారు అని వారికి ఆ అవకాశం ఇవ్వకూడదు అని సత్యానందం అన్నారు.

# కొత్తపేట కేదార్లంకలో అర్ధరాత్రి అక్రమ ఇసుక తవ్వకాలు అధికారుల నిర్లక్ష్యం





**కొత్తపేట జూన్ 17. విశ్వం వాయిస్ న్యూస్ :** అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని కొత్తపేట, మండపేట నియోజకవర్గానికి చెందిన కేదార్లంక గ్రామంలో అధికారుల నిర్లక్ష్యం కారణంగా అర్ధరాత్రి అక్రమ ఇసుక తవ్వకాలు బాగా పెరిగిపోతున్నాయి. గోదావరి నదీతీరంలో జూన్ 8వ తేదీ నుండి ఇసుక తవ్వకాలు నిలిపేయాలని కలెక్టర్ జారీ చేసిన ఉత్తర్వులను గాలికొదిలేసినట్టు పరిస్థితి కనిపిస్తోంది. ప్రభుత్వ నిబంధనలను పక్కనపెట్టి భారీ యంత్రాలతో నదీతీరంలో ఇసుక తవ్వి, టాక్టర్ల ద్వారా తరలింపు జోరుగా సాగుతోంది. ప్రతి రాత్రి వందల సంఖ్యలో ట్రాక్టర్లు ఇసుకను రవాణా చేస్తున్నట్టు కొందరు తెలిపారు. అయినప్పటికీ, సంబంధిత అధికారులు ఏ ఒక్కరు కూడా స్పందించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. అధికారుల సహకారంతోనే ఈ అక్రమాలు జరుగుతున్నాయా.?" అనే చర్చ ప్రజల మధ్య నడుస్తోంది. ఇసుక మాఫియాపై కఠిన చర్యలు తీసుకోవాలని, నిబంధనలను ఉల్లంఘిస్తున్న వారిని అరెస్టు చేయాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

### యోగాంధ్ర కార్యక్రమంపై అనకాపల్లి కలెక్టరేట్ లో పాల్గొన్న ఎమ్మెల్యే




**కొత్తపేట జూన్ 17. విశ్వం వాయిస్ న్యూస్ :** జూన్ 21వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన యోగాంధ్ర కార్యక్రమంపై అనకాపల్లి కలెక్టరేట్ లో అనకాపల్లి జిల్లా ఇంచార్జ్ మంత్రి కొల్లు రవీంద్ర అధ్యక్షతన మంగళవారం సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకా యల అయ్యన్నపాత్రుడు, హోంమంత్రి వంగలపూడి అనిత, పర్యాటక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ తో పాటు పలువురు శాసనసభ్యులు పాల్గొన్నారు. ఈ సమావేశానికి కొత్తపేట శాసనసభ్యులు బండారు సత్యానందరావు హాజరై యోగాంధ్ర కార్యక్రమం విజయవంతానికి పలు సూచనలు అందజేశారు.

# సీఎం పర్యటనలో ఎమ్మెల్యే సుబ్బరాజు అందించిన ఫిర్యాదులు త్వరిత గతిన పూర్తి చేయాలి

## సంబంధిత శాఖల అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్

**అమలాపురం, జిల్లా ప్రతినిధి విశ్వం వాయిస్ న్యూస్ జూన్ 17:** గత మే నెల 31వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి కాట్రేనికోన మండలం చెయ్యేరు పర్యటన సందర్భంగా స్థానిక శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు వారి ద్వారా అందిన11 ఫిర్యాదులు, ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు వేదిక ద్వారా స్వీకరించిన 21 ఫిర్యాదులు పరిష్కారంపై సంబంధిత శాఖ అధికారులు తమ పరిధిలోని రాష్ట్రస్థాయి అధికారుల కు నివేదించి పరిపాలన ఆమోదం నిధులు కోరుతూ త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా మహేష్ కుమార్ ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ నందు అధికారులతో ముఖ్యమంత్రివ ర్యులు హామీలపై సమీక్షిం చారు చెయ్యేరు కమ్యూ నిటీ ప్రొటెక్టెడ్ వాటర్ స్కీం కు సంబంధించి ,అంతర్గత సీసీ డ్రైన్స్ కు సంబం ధించి ప్రతిపాదనలు, రహదారులు భవనాలు శాఖ సంబంధించి







గుత్తెనదీవి జి మూల పాలెం వంతెన రోడ్లు నిర్మాణం, ముమ్మడివరం కాట్రేనికోన రోడ్డు నిర్మాణం, మురమళ్ళ ఎదురులంక రోడ్డు, వరద కరకట్ట బలోపేతం, బీసీ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం,రామాలయం పేట వరద కట్ట బలో పేతం అభివృద్ధి పనుల ను స్థానిక శాసనసభ్యులు ప్రతిపాదించారన్నారు. వీటి ప్రతిపాదనలపై తీసుకొన చర్యలను విడివిడిగా అధికారులను అడిగి తెలుసుకున్నారు వీటిపై మరొకసారి ఉన్నత స్థాయి అధికారులతో సంప్రదించి నిధులు మంజూరు కోరి త్వరితగతిన పనుల చేపడుతూ పూర్తి చేయాలని ఆదేశించారు సాయి లక్ష్మీ చంద్ర దివ్యాంగురాలు ఉద్యోగం ఇల్లు ఇప్పించాలని యల మాటి పట్టాభి రామారా వు తదితరులు ఎం టి యు 36 36 ధాన్యం కొనుగోలు సమస్యలపై ఫిర్యాదు అందించారు మట్ట మహాలక్ష్మి భూ ఆక్రమణలు తొలగించి ముంపును నివారించాలని కోరారు. నల్లమిల్లి వీర్రెడ్డి పెండింగ్ బిల్లులు ఇప్పించాలని, రెడ్డి సుబ్రహ్మణ్యం ఆర్డీవో కార్యాలయ అద్దె బిల్లులు ఇప్పించాలని కోరారు మొల్లేటి లక్ష్మి వితంతువు పింఛన్ మరియు ఇంటి రుణం మంజూరు చేయాలని, సత్య అనిత ఉద్యో గం ఇప్పించాలని ఉప్పల గుప్తం సత్యవతి కిరాణా షాపు ఏర్పాటుకు రుణం మంజూరు చేయాలని, గంటి మరియమ్మ కిరాణా షాప్ ఏర్పాటుకు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణం మంజూరు చేయాలని సవరపు రత్నం ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణం ఇప్పిం చాలని దరఖాస్తు చేసు కున్నారన్నారు వీరి ఫిర్యాదులపై ఉన్నతాధికారులతో ప్రాధాన్యత క్రమంలో సమీక్షిస్తూ ఆ యొక్క యూనిట్లను మంజూరు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ రాజకుమారి సంబంధిత శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు

## రైతులకు వెన్నుదన్నుగా కూటమి ప్రభుత్వం....

ఎమ్మెల్యే బందారు సత్యానందరావు.



**విశ్వం వాయిస్ న్యూస్ రావులపాలెం** వ్యవసాయానికి సాంకేతికతను జోడిస్తే రైతులకు మేలు చేకూరుతుందని, వ్యవసాయ రంగంలో గేమ్ చేంజర్ గా డ్రోన్ల వాడకం మారనుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. రావులపాలెం గర్ల్స్ హై స్కూల్ గ్రౌండ్ లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో లబ్ధిదారులైన అన్నదాతలకు పవర్ టిల్లర్లు, డ్రోన్లు ఎమ్మెల్యే అందజేశారు.మొత్తం 59 మంది లబ్ధిదారుల్లో 52 మందికి రూ.1.16 కోట్ల (1,16,19,860 రూపాయలు) విలువైన పవర్ టిల్లర్లను అందజేశారు. ఇందులో ప్రభుత్వ సబ్సిడీ రూ. 50,47,340 కాగా మిగిలినది రైతుల భాగస్వామ్యంగా ఉన్నదని వ్యవసాయ అధికారులు తెలిపారు. నియోజకవర్గం లోని నాలుగు మండలాలకు చెందిన ఏడుగురు రైతులకు రూ.68.60 లక్షల విలువైన డ్రోన్లను అందజేశారు. ఇందులో రూ.54.88లక్షలు ప్రభుత్వ సబ్సిడీ కాగా,రూ.13.72 లక్షలు రైతుల భాగస్వామ్యంగా ఉందని వ్యవసాయ అధికారులు తెలిపారు. పంపిణీ అనంతరం శాసనసభ్యులు సత్యానందరావు మాట్లాడుతూ వ్యవసాయరంగంలో నానాటికీ పెరుగుతున్న పెట్టుబడులను నియంత్రించి అధిక దిగుబడులను సాధించేందుకు వ్యవసాయ యాంత్రీకరణ ఎంతగానో దోహదం చేస్తోందన్నారు.సాగు విధానంలో వస్తున్న విప్లవాత్మక మార్పులను అన్నదాతలు అందిపుచ్చుకోవాలని సూచించారు. అన్నదాతలకు అండగా కూటమి ప్రభుత్వం నిలుస్తుందని ఆయన వ్యాఖ్యానించారు.ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ, అయినవిల్లి సత్తిబాబు గౌడ్ మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాయవరం మండల వ్యవసాయ అధికారిగా కేవీఎన్ రమేష్ కుమార్ బాధ్యతలు



**రాయవరం,విశ్వంవాయిస్ న్యూస్,రిపోర్టర్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, మండపేట నియోజకవర్గం, రాయవరం మండలం నుండి మండపేట బదిలీపై వెళ్లిన మండల వ్యవసాయ అధికారి ప్రభాకర్ స్థానంలో, కెవిఎన్ రమేష్ కుమార్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు, కపిలేశ్వరపురం మండలంలో ఏవో గా సేవలందించి రాయవరం మండలానికి బదీలిపై వచ్చారు, అనంతరం విలేకరులతో మాట్లాడుతూ సిబ్బందితో సమన్వయం కలిగి పని చేస్తూ,మండలంలో రైతులకు అన్ని విధాలుగా అందుబాటులో ఉంటానని, వ్యవసాయంలో రైతులు అధిక దిగుబడులు పొందేలా సలహాలు,సూచనలు తెలియజేస్తూ, పంట ఉత్పత్తి, తెగుళ్ళ నివారణ, స్థిరమైన వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పిస్తానని తెలిపారు.

## వ్యవసాయ అధికారిగా వృత్తికే వన్నెతెచ్చిన వ్యక్తి ప్రభాకర్

రాయవరం నుండి మండపేట వ్యవసాయ అధికారిగా బదిలీ

మండల వ్యవసాయ సహాయకుల ఆధ్వర్యంలో ఘన సన్మానం



**రాయవరం,విశ్వంవాయిస్ న్యూస్,రిపోర్టర్ :** రాయవరం మండల వ్యవసాయ అధికారిగా సేవలందించి బదిలీపై మండపేట వ్యవసాయ అధికారిగా వెళ్తున్న కే ప్రభాకర్ కు మండలంలోని వ్యవసాయ సహాయకుల ఆధ్వర్యంలో ఘన సత్కారం నిర్వహించారు. ఈ సన్మాన సత్కార కార్యక్రమానికి రాయవరం మండల తహసీల్దారు ఐపీ శెట్టి ముఖ్య అతిథిగా పాల్గొని దుశ్శాలువా కప్పి పూలమాలలతో సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అగ్రికల్చర్ అధికారి ప్రభాకర్ వృత్తి పట్ల అంకిత భావంతో పనిచేసి,వృత్తికే వన్నె తెచ్చారని ఎమ్మార్వో కొనియాడారు, మండలంలోని ప్రతి గ్రామంలోనూ రైతులు సేంద్రియ ఎరువులు వాడుతూ, ప్రకృతి వ్యవసాయం చేసేలా వారిని ప్రోత్సహిస్తూ, చైతన్యవంతులను చేసేందుకు ప్రణాళికలు రూపొందించి కృషి చేశారని, రైతులందరి వివరాలు సేకరించి వారు ఏ పద్ధతిలో సాగు చేస్తున్నారో తెలుసుకుని, వారికి సేంద్రియ సాగు చేయడం వల్ల కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించారని, మండల వ్యవసాయ అధికారిగా ప్రభాకర్ చేసిన సేవలను కొనియాడుతూ, ఉద్యోగులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకుల కమిటీ అధ్యక్షులు టి.తులసీదర్, ఉపాధ్యక్షులు ఎస్. కృష్ణ తేజ, గ్రామ వ్యవసాయ సహాయకులు, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# యోగా దినోత్సవం విజయవంతం చేయాలి

## మండల తాసిల్దార్, ఎంపీడీవోలు, ఎంఈఓ లను ఆదేశించిన కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్

**అమలాపురం, జిల్లా ప్రతినిధి, విశ్వం వాయిస్ న్యూస్ జూన్ 17** మంగళవారం స్థానిక కలెక్టరేట్ నుండి మండల స్థాయి వరకు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి యోగాంధ్ర నిర్వహణ తల్లికి వందనం, కార్యక్రమాలపై మండల అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పాఠశాలలు కళాశాలలు కమ్యూనిటీ హాలు స్టేడి యంలు బహిరంగ ప్రదేశాలలో సుమారుగా 4500 వేదికలను గుర్తించి ఎనిమిది లక్షల మందితో ఈనెల 21వ తేదీ శనివా రం కామన్ యోగ ప్రోటో కాల్ 45 నిమిషాల పాటు నిర్వహించాలని ఆదేశిం చారు. దీనికి ముందుగా వేదికలు గుర్తింపు విద్యార్థులు తదితర జనాభా నమోదు ప్రక్రియను వెంటనే పూర్తి చేసి 18, 19, 20 తేదీ లలో శిక్షణ ట్రైల్ రన్ యోగ కార్యక్రమాలు నిర్వహించి ఈనెల 21వ తేదీ దిగ్విజయంగా యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. ఈ ప్రక్రియలో తాసిల్దార్లు ఎంపీడీవోలు ఎంఈఓ లు కీలక భూమికి పోషించి వేడుకలు జనాభా సమీకరణ పై ప్రత్యేక దృష్టి సారించి విజయవంతానికి పాటు పడాలన్నారు.1 నుండి 12 తరగతి నమోదు యోగాంధ్ర యాప్ లో నమోదు చేయాలని అందరూ శిక్షణ కార్యక్రమాలలో పాల్గొనేలా చొరవ తీసుకోవాలని మూడు రోజులు శిక్షణ కార్యక్రమాల్లో పాల్గొన్న వారికి విద్యాశాఖ ప్రశంసా పత్రాన్ని అందిస్తుందని తెలిపారు. మూడు రోజులు యోగా శిక్షణ కార్యక్రమాలను 21వ తేదీ యోగ కార్యక్రమం యొక్కఫోటోను చిత్రీకరించి యాప్ లో అప్లోడ్ చేయాలని ఆదేశించారు. తల్లికి వందనం కార్యక్ర మానికి సంబంధించి ఈ కేవైసీ పెండింగ్ సమ స్యలు 2,453 వరకు ఉన్నాయని అదేవిధంగా తల్లులు చనిపోయిన వారి సంఖ్య 260 వరకు ఉందని చిన్నారుల చనిపోయిన సంఖ్య జిల్లాలో 24 వరకు ఉన్నదని, ఎన్పీసీఐ మ్యాపింగు, పెండింగ్ అంశాలపై క్షేత్రస్థాయిలో నిజ నిర్ధారణ చేసుకొని అప్లోడ్ చేస్తూ అర్హులకు న్యాయం చేకూర్చాలని ఆయన ఆదేశించారు. 9 అంచెల విద్యావ్యవస్థల ఏర్పాటుపై సమీక్షిస్తూ పాఠశాలలకు దూరంగా ఉన్న సుమారు 800 మంది విద్యార్థులు ట్రావెలింగ్ అలవెన్సులు పొందే వెసులుబాటు ఉందన్నారు. సచివాలయ సిబ్బంది బదిలీల ప్రక్రియ అత్యంత పారద ర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్ర మంలో డిఆర్ఓ రాజకుమారి జిల్లా స్థాయి అధికా రులు పాల్గొన్నారు



# నూతన ఏవో రమేష్ కుమార్ ఆధ్వర్యంలో "పొలం పిలుస్తుంది"

## మేలు రకం విత్తనాలు ఎంపికతో అధిక దిగుబడి సాధ్యమవుతుంది

## పొలం గట్టుమీద కూరగాయల సాగుతో అధిక ఆదాయం పొందవచ్చు

## మండల వ్యవసాయ అధికారి కెవిఎన్ రమేష్ కుమార్

**రాయవరం, విశ్వంవాయిస్ న్యూస్, రిపోర్టర్ :** మండల కేంద్రమైన రాయవరం గ్రామంలో మండల వ్యవసాయ అధికారిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కె.వి.ఎన్ రమేష్ కుమార్ ఆధ్వర్యంలో "పొలం పిలుస్తుంది" కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో రమేష్ కుమార్ రైతులతో మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ ఈ కేవైసీ జూన్ నెల 18వ తారీకు లోపు పూర్తి చేసుకోవాలని సూచించారు, తొలకరి పంటకు విత్తనాల ఎంపిక, నారుమడి,ఎరువుల విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు వివరించారు, ఖరీఫ్ సీజన్ లో స్వర్ణ (ఎమ్.టి.యు 7029) రకం బదులుగా ఎమ్.టి.యు 1318 రకం సాగు చేయడం వలన ప్రకృతి వైపరీత్యాలను సమర్థవంతంగా ఎదుర్కొని మంచి దిగుబడి వస్తుందని, పొలం గట్టు మీద కూరగాయలు సాగు చేసి అదనపు ఆదాయం పొందవచ్చని సూచించారు, తక్కువ మోతాదులో పురుగు మందులు ఉపయోగించి, సేంద్రీయ పద్ధతిలో పండించిన పంటలు ఆరోగ్య సమస్యలను దూరం చేస్తాయని రమేష్ కుమార్ తెలిపారు.



# డి ఎస్ ఓ ను కలిసిన వినియోగదారుల సంఘము ప్రతినిధులు

**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ వినియోగదారుల సంఘ ప్రతినిధులు జిల్లా పౌర సరఫరాలఅధికారి అడపా ఉదయభాస్కర్ ను కలిశారు. రాష్ట్ర ప్రభుత్వంప్రతినెలా ఇచ్చే నిత్యావసర వస్తువులు వాహనాలు ద్వారా ఇంటింటికి సరఫరాచేసే వారు అని ప్రస్తుతం చౌక దుకాణాలు వద్దనే ఇస్తున్నారన్నారు. అమలా పురం పురపాలక సంఘము 30వార్డుల ప్రజలకు అల్లవరం మండలం దేవర్లంక-బోడసకుర్రు లో టి డ్కో గృహాలు నిర్మించి ఇచ్చారు. వారు పట్టణానికి 8కి.మీ దూరంలో వున్నారు.ఐతే ఇక్కడ సుమారు 500కుటుంబాలు నివాసముంటున్నాయి. వారికీ టిడ్కో లోనే బోడసకుర్రులో ఒక రేషన్ డీలర్ ద్వారా ఇచ్చే ఏర్పాటు చేసారు. జూన్ నెలలో చౌక దుకాణం దగ్గరకు వెళ్లి తీసుకోవలసి వచ్చింది. ఐతే పాత పద్ధతి ప్రకారం టిడ్కో లో ఉంటున్న వారికి అక్కడ ఇచ్చే ఏర్పాటు చేయాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు అరిగెల వెంకటరామారావు, ప్రధాన కార్య దర్శి జి.ఎస్. రావు, కోశాధి కారి జి. రవి కుమార్ పాల్గొన్నారు.



## కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన డిఐపిఆర్వో శ్రీనివాస్

**అమలాపురం, జిల్లా ప్రతినిధి, విశ్వం వాయిస్ న్యూస్ జూన్ 17:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాకు నూతన జిల్లా సమాచార పౌర సంబం ధాల అధికారి గా నియమింప బడిన సిహెచ్ శ్రీనివాస్ పదవి బాధ్యతలను బదిలీపై వెళ్లిన కె లక్ష్మీనారాయణ నుండి మంగళవారం స్థానిక కలెక్టరేట్ నందు స్వీకరించారు. ఈ మేరకు ఆయన జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ వారిని మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను బహు కరించారు. ఈ సందర్భం గా జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ మాట్లాడుతూ ప్రజా సంబంధాల వ్యాప్తి కొరకు బహుళ మీడియా వ్యవస్థల ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ ప్రచార మాధ్యమాల ద్వారా సమర్థవంతమైన ప్రచారం చేస్తూ ప్రజలకు మరియు ప్రభుత్వానికి మధ్య వారధిగా వ్యవహరిం చడంలో ముఖ్య భూమిక పోషించాలన్నారు ప్రభుత్వ విధానాలు, ప్రణాళి కలు మరియు సంక్షేమం, అభివృద్ధి కోసం ఉద్దేశించిన కార్యక్రమాలపై అన్ని వర్గాల ప్రజలలో అవగాహన కల్పిస్తూ చిట్ట చివరి లబ్ధిదారుల వరకు సద్వినియోగం చేసుకు నేలా విస్తృత ప్రచారం గావించాలన్నారు ప్రాధ మికంగా ప్రభుత్వ విధా నాలు కార్యక్రమాల గురిం చి ప్రజలకు తెలియజే యడం పై ఒక వైపు ప్రచారం చేస్తూ,మరోవైపు ప్రభుత్వం తన విధానాలు మరియు కార్యక్రమా లపై ప్రజల స్పందన గురించి ప్రభుత్వానికి తెలియ జేయాల్సిన బాధ్యత సమాచార పౌర సంబంధాల శాఖ అధికా రులపై ఉందన్నారు. ఈ పదవి బాధ్యతల స్వీకర ణ కార్యక్రమంలో బదిలీపై వెళ్లిన డిఐపిఆర్ఓ కె లక్ష్మీ నారాయణ, డివిజనల్ పి ఆర్వోఒ వి వి రామిరెడ్డి సిబ్బంది నాగరాజు, నరసింహారావు పి విఘ్నేశ్వరి పాల్గొన్నారు.



## మున్సిపల్ కమిషనర్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన టీడీపీ కౌన్సిలర్లు..



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్** అమలాపురం మున్సిపల్ కమిషనర్ గా సోమవారం బాధ్యతలు స్వీకరించిన నిర్మల్ కుమార్ ను మంగళవారం టీడీపీ కౌన్సిలర్లు ఆశెట్టి నాగ దుర్గ, బొర్రా వెంకటేశ్వరరావు, చిక్కాల రాంబాబు, అబ్బిరెడ్డి చంటి, మాజీ కౌన్సిలర్ ఆశెట్టి ఆదిబాబు తదితరులు కమీషనర్ ఛాంబర్ నందు మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా పట్టణాభివృద్ధికి తమ వంతు కృషి, సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.

## మండల వ్యవసాయ అధికారిగా కె. ధర్మ ప్రసాద్ బాధ్యతలు స్వీకరించారు



**అంబాజీపేట విశ్వం వాయిస్ న్యూస్** అంబాజీపేట మండల వ్యవసాయ అధికారిగా కె. ధర్మ ప్రసాద్ అధికార బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వ్యవసాయదారులకు, రైతులకు అందుబాటులో ఉంటానని అన్నారు . రైతులకు ఎటువంటి సమస్యలు వచ్చినా నేరుగా సంప్రదించవచ్చునని అన్నారు. అన్నివిధాలా సహకారం సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ప్రస్తుతం అంబాజీపేట మండల వ్యవసాయ అధికారిగా విధులు నిర్వహించిన సిహెచ్ డి విజయ కుమార్ అంబాజీపేట వ్యవసాయ శాఖ లో సాయిల్ టెస్టింగ్ ల్యాబొరేటరీ వ్యవసాయ అధికారిగా బదిలీ అయినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన సేవలను గుర్తించి పలువురు రైతులు కృతజ్ఞతలు తెలిపారు. పలువురు రైతు సంఘాల ప్రతినిధులు, అధికారులు పాల్గొని కొత్తగా బాధ్యతలు స్వీకరించిన కె. ధర్మ ప్రసాద్ కి శుభాకాంక్షలు తెలిపారు.

## విద్యుత్ సబ్ స్టేషన్‌లో ఎల్‌వి 2 లైన్‌లో ఫెయిల్ అయినా బ్రేకర్ లింబుకు మరమ్మత్తులు

**లిఏ డి ఈ సుదీర్ బాబు, జే ఈ రాజ్ కపూర్ , ప్రొటెక్షన్ ఏ ఈ రామకృష్ణ ఆధ్వర్యంలో మరమ్మత్తులు.**



**కూనవరం విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా,కూనవరం మండలంలోని భీమవరం గ్రామంలో ఉన్న విద్యుత్ సబ్ స్టేషన్ నందు ఎల్ వి 2 బ్రేకర్ లింబు ఫెయిల్ అవ్వడంతో వర రామచంద్రపురం విద్యుత్ లైన్ ఎల్ వి 2 లో ఏర్పడిన అంతరాయం ను తొలగించేందుకు, ఏడిఈ సుధీర్ బాబు, ప్రొటెక్షన్ ఏయి రామకృష్ణ బొమ్మూరు,బీమవరం సబ్ స్టేషన్ జే ఈ రాజ్ కపూర్, సిబ్బంది ఆధ్వర్యంలో ఫెయిల్ అయినా బ్రేకర్ లింబ్ కు మారమ్మత్తులు చేయండం జరిగింది.దీని కొరకు కొత్త సామాగ్రి ని రాజమహేంద్రవరం, బొమ్మూరు స్టేషన్ నుంచి తీసుకురావడం జరిగిందని ఏ డి ఈ సుదీర్ బాబు తెలిపారు. ఫెయిల్ అయినా బ్రేకర్ లింబు స్థానం లో నూతన సామాగ్రి అమర్చడం జరిగిందని, విద్యుత్ ఓవర్ లోడ్ అయినపుడు ఇలాంటి సమస్యలు తల ఎత్తుతాయని , జే ఈ రాజ్ కపూర్ తెలిపారు. ఈ మరమ్మత్తు కార్యక్రమం లో ఈఏ డి ఈ సుదీర్ బాబు, ప్రొటెక్షన్ ఏ ఈ రామకృష్ణ, జే ఈ రాజ్ కపూర్, శ్రీనివాస్ వర్మ, సిబ్బంది పాల్గొన్నారు.

## అయ్యవారిగూడెం ఆర్‌ఓ ప్లాంట్ పనులు వెంటనే ప్రారంభించాలని అధికారులుకు ఆదేశాలు

**చింతూరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి అపూర్వ భారత్ ఐఏఎస్**



**కూనవరం విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా కూనవరం మండలం అయ్యవారిగూడెం గ్రామంలో గౌరవ ఐటీడీఏ పీవోఅపూర్వ భారత్ ఐ.ఏ.ఎస్ వారిని కూనవరం మండలం వైస్సార్సీపీ యూత్ లీడర్ కరక రాజ్ కుమార్ గౌరవంగా కలిసి గ్రామంలో పలు సమస్యల పై వివరించడం జరిగింది. అయ్యవారిగూడెం గ్రామంలో ఆర్ ఓ. ప్లాంట్ ఏర్పాట్లు చేస్తామని గతం లో పి ఓ గారు ఇచ్చిన మాటప్రకారం ఈరోజు అయ్యవారిగూడెం గ్రామాన్ని సందర్శించి, తక్షణమే అధికారులకు ఆర్ ఓ ప్లాంట్ పనులు ప్రారంభించాలని ఆదేశాలు ఇవ్వడం అయినది. ఈ కార్యక్రమంలో అయ్యవారిగూడెం గ్రామ పెసా ఉపాధ్యక్షులు నువ్వ శేఖర్ బాబు,పైద వెంకయ్య,సొందే బొజ్జి,పైదా వెంకన్నబాబు, పోడియం నాగబాబు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# జగన్ అంటే నమ్మకం.. చంద్రబాబు అంటే మోసం పుస్తక ఆవిష్కరణ

**బాబు మోసాలును ప్రజలులోకి తీసుకెళ్లే ప్రయత్నం... భారత దేశ చరిత్రలో ఇచ్చిన హామీలు నెరవేర్చిన ముఖ్యమంత్రి జగన్...**

**రామచంద్రపురం మండల వైసీపీ పార్టీ అధ్యక్షుడు ఆధ్వర్యంలో పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం... రాబోయే ఎన్నికలులో మళ్ళీ వైసీపీదే అధికారం...**

రామచంద్రపురం నియోజకవర్గం విశ్వం వాయిస్ న్యూస్ :-ద్రాక్షారామ,హాసన్నబాధ :-రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ మరియు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు, రామచంద్రపురం నియోజకవర్గం వైసీపీ ఇంచార్జ్ పిల్లి సూర్యప్రకాష్ ఆదేశాలు మేరకు రామచంద్రపురం మండల వైసీపీ పార్టీ అధ్యక్షుడు పోలినాటి వరప్రసాద్ ఆధ్వర్యంలో జగన్ అంటే నమ్మకం చంద్రబాబు అంటే మోసం పుస్తకం ఆవిష్కరణ జరిగింది. రామచంద్రపురం మండలం హసన్ బాద బీసీ కల్యాణమండపం నందు నిర్వహించారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు పోలినాటి వరప్రసాద్ మాట్లాడుతూ మాజి ముఖ్యమంత్రి వైస్ జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను సంవత్సర కాలంలోనే అమలు చేసిన నాయకుడని,అలానే భారత దేశ చరిత్రలో ఎన్నికల లో ఇచ్చిన హామీలులో నవరత్నాలు అనే పథకాలతో పాటు అనేక మైన సంక్షేమ పథకాలు అమలు చేసిన ముఖ్య మంత్రి ఒకే ఒక జగన్.అందకే జగన్ అంటే



నమ్మకం,బాబు అంటే మోసం అనే పుస్తకం ఆవిష్కరణ ద్వారా ప్రజలులోకి వెళ్లే విధంగా జరిగింది. చంద్రబాబు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా,ప్రజలను తనకున్న ఎల్లో మీడియా ద్వారా ప్రజలును ప్రక్కదోవ పట్టిస్తున్నారే తప్ప అమలు చేసే విధానం లేదు అందుకే చంద్రబాబు అంటే మోసం అని అన్నారు.అలాగే మండల ఎంపిపి అంబటి భవాని మాట్లాడుతూ చంద్రబాబు ఇచ్చిన హామీలలో మహిళలుకు ఉచిత బస్ అని చెప్పి నేటికీ అమలు చేయకుండా మహిళల్ని, అలానే నాడు మాజి ముఖ్య మంత్రి జగన్ ప్రవేశపెట్టిన అమ్మవడి అనే పథకానికి పేరు మార్చి తల్లికి వందనం అని పెట్టి 15 వేలరూపాయలు కాకుండా 13 వేలు వేసి మహిళలును మోసం చేసిన ఘనుడు చంద్రబాబు.ఈ కార్యక్రమంలో జిల్లా వైసీపీ అధికార ప్రతినిధి పేమ్మిరెడ్డి మురలి చంద్రబాబుపై సెటర్లు వేశారు.అందులో ముఖ్య మైన అంశం రైతులకు రైతు భరోసా అమలు చేయకుండా జాప్యం చేస్తూ,నిరుద్యోగ భృతి మరియు అలానే ఉద్యోగాలు కల్పించడంలో చంద్రబాబు ఎన్నికలులో చెప్పిన మాటలు అన్ని కూడా అబద్దం అని ప్రజలు తెలుసుకున్నారని రాబోయే ఎన్నికలులో కూటమి ప్రభుత్వంకి కచ్చితంగా బుద్ధి చెపుతారన్నారు.ఈ కార్యక్రమంలో రామచంద్రపురం మండలంలో గ్రామాల సర్పంచ్ లు మరియు ఎంపీటీసీ,నాయకులు కార్యకర్తలుకు వాసంశెట్టి శ్యామ్ ధన్యవాదములు తెలిపారు.

## అడిగిన వెంటనే పాఠశాల రూపు రేఖలు మార్పించి 'పూర్వ' వైభవం తెప్పించిన చింతూరు ఐటీడీఏ పీవో అపూర్వ భరత్ ఐఎఎస్

**సమారిటన్స్ ఫర్ ద నేషన్ స్వచ్ఛంద సంస్థ 2 లక్షల ఆర్థిక సాయం.**

**కూనవరం విశ్వం వాయిస్ న్యూస్ :** ఆల్లూరి సీతారామరాజు జిల్లా, కూనవరం మండలం, కొండాయిగూడెం గ్రామంలో ఎంపీపీస్ స్కూల్ రీఓపెనింగ్ కార్యక్రమానికి గౌరవ చింతూరు ఐ.టీ.డీ.ఏ పి ఓ అపూర్వ భరత్ ఐ.ఏ.ఎస్ వారి చేతుల మీది గా ప్రారంభించడం జరిగింది. ఈ స్కూలు శిధిలవాస్తులో వుంది అన్ని వర్షం వస్తే కనీసం కింద కూర్చోడానికి వీలు లేకుండా మొత్తం వర్షం నీటితో నిండిపోతుంది అన్ని గ్రామస్తులు ఐ టీ డి ఏ ప్రాజెక్ట్ అధికారిని కలవడం జరిగింది. ఈ విషయం లో చింతూరు ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి సానుకూలంగా స్పందించి, సమరిటన్స్ ఫర్ ది నేషన్ స్వచ్ఛంద సంస్థ అధినేత రామ్ కుమార్ క్యూబ్ వైస్ సాఫ్ట్వేర్ సొల్యూషన్స్ వాళ్ల సహకారంతో, సమారిటన్స్ ఫర్ ద నేషన్ స్వచ్ఛంద సంస్థ వాళ్లు ఈ కార్యక్రమాన్ని ఈ యొక్క ప్రాజెక్టు వ్యయం 2లక్షల రూపాయిలతో నాడు నేడు తరహా లో స్కూల్ రూపురేఖలు మార్చడం జరిగింది. ఈ స్కూల్ విషయం లో మా పిల్లల భవిష్యత్తు ని దృష్టిలో




పెట్టుకొని స్వచ్ఛంద సంస్థ చేసిన సహాయాన్ని మా గ్రామస్తులు ఎప్పటికీ మర్చిపోమని వారికి కృతజ్ఞతలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూత్ లీడర్ కరక రాజ్ కుమార్,సోడే ముత్తయ్య, సోడే రాజబాబు,సోడే కన్నారావు,మడకం శ్రీను, మడకం మల్లయ్య, కారం శ్రీను, కుంజా రాము, మడకం నాగరాజు, గ్రామస్తులు పిల్లల పేరెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

## పర్మినెంట్ అయినా చేయండి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అయినా అమలు చేయండి

**ఎన్నికల హామీల వాగ్దానాల్లో లేని ఆంక్షలు పథకాల అమల్లో ఎందుకు**

**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అనుబంధ సంఘ కాకినాడ కమిటీ అధ్యక్షులు బొబ్బిలి శ్రీనివాసరావుఆధ్వర్యంలో మంగళవారం ఉదయం కాకినాడలో స్థానిక కాకినాడ మున్సిపల్ కార్యాలయం వద్ద పారిశుద్ధ్య కార్మికులకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల అమలు చేయాలని నిరసన ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నాకు ముఖ్య అతిథిగా ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ పాల్గొన్నారు. ప్రసాద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు,కాకినాడ స్పెషల్ సానిటేషన్ ,టాయిలెట్ వర్కర్స్, బ్యాంక్స్,స్కూల్స్, పార్క్స్, కాలేజీలలో, ఎలక్ట్రిసిటీ, ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి, ఆర్టీసీ, తదితర రంగాల ప్రభుత్వ కార్యాలయంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు తక్షణమే అమలు చేయాలని ప్రసాద్ డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ అయినా చేయండి, ప్రభుత్వ సంక్షేమపథకాలు అయినా అమలు చేయండి, జీతాలైన పెంచండి అని అన్నారు. ఎన్నికల హామీల వాగ్దానాల్లో లేని ఆంక్షలు పథకాల అమల్లో ఎందుకు విధిస్తున్నారని, లబ్ధిదారుల సంఖ్య తగ్గించేందుకు ఇది కుట్రలో భాగమని ఆయన అన్నారు. స్మార్ట్ మీటర్లు బిగింపు కారణంగానే అందరికీ 300 యూనిట్లు విద్యుత్




బిల్లు పెరుగుతుందని, గ్రామీణ ఉపాధి హామీ కూలీలు కి, వ్యవసాయ కూలీలకు, తాపీ కూలీలకు, తదితర రంగాల కార్మికులందరికీ నెలసరి ఆదాయం 12 వేలకు మించి ఉంటుందని దీనిని కుంటి సాకగా చూపించి పథకాలు ఎగ్గొట్టడానికి నెలసరి ఆదాయం వంకలు చూపించడం సరికాదని అని అన్నారు. ఎన్నికల హామీలో భాగంగా కుటుంబంలో ఉన్న తల్లుల చదువుకునే పిల్లలందరికీ తల్లికి వందన పథకం అమలు చేయాలని ఆంక్షలు ఎత్తివేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి సత్యనారాయణ, బంగారు రాజేష్, బొబ్బిలి ఈశ్వరరావు, నిమ్మకాయ ఈశ్వరరావు, కటారి సత్యనారాయణ, మణికంఠ, నక్క లక్ష్మణ్, సత్యనారాయణ, నక్క అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వానికి విద్యాభివృద్ధి ధ్యేయం

**రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ**




**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు , డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన తల్లికి వందనం నిధులు తమ పిల్లల చదువులకు ఎంతో ఉపయోగపడతాయని విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తంచేశారు.ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేసేందుకు రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ క్యాంపు కార్యాలయం వద్ద ఆయన్ని విద్యార్థులు వారి తల్లిదండ్రులు కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పంతం నానాజీ గారు మాట్లాడుతూ ముగ్గురు, నలుగురు పిల్లలు ఉన్న తల్లిదండ్రులకు తల్లికి వందనం నిధులు ప్రభుత్వం జమ చేసిందని, గత ప్రభుత్వంలా ఒక్కరికి మాత్రమే కాకుండా ఎంత మంది ఉంటే అంత మంది కి కూటమి ప్రభుత్వం జమ చేసిందన్నారు. స్కూల్ లు ప్రారంభించే సమయానికి ప్రభుత్వం నిధులు జమ చేయటంతో తల్లిదండ్రుల ఎంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. రూరల్ నియోజకవర్గం పరిధిలో 49 కోట్ల 12 లక్షల 65 వేలు తల్లికి వందనం నిధులు జమ చేశారన్నారు. కూటమి ప్రభుత్వం లో అభివృద్ధి తో పాటు సంక్షేమం అమలు చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమం లో మండల విద్యా శాఖ అధికారులు, కూటమి నాయకులు, విద్యార్థులు, తల్లి తండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి సుభాష్ పుట్టినరోజు వేడుకలు నిర్వహించిన నాయకులు



**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి, యువ నాయకుడు వాసంశెట్టి సుభాష్ జన్మదిన వేడుకలు నారా లోకేష్ యువజన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మండపాక సుబ్బు ఆధ్వర్యంలో కార్యకర్తలు సుభాష్ పేరిట వివిధ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేయించి రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ చెరుకూరి సాయిరాం వర్మ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షులు బత్తుల సూర్యప్రసాద్ ముమ్మిడివరం ఫౌండేషన్ అధ్యక్షులు అంగాన్ని శేషగిరి వర్మ ప్రత్తిపాడు ఫౌండేషన్ అధ్యక్షులు అడపా జగదీష్ రూరల్ ఫౌండేషన్ అధ్యక్షులు మండపాక నాగబాబు అడపా గోపి తదితరులు కేక్ కట్ చేసి అభిమానులకు కార్యకర్తలకు సభ్యులకు మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం నారా లోకేష్ యువజన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇద్దరి పేద విద్యార్థి విద్యార్థులకు నగదు సహాయం చేశారు. అనంతరం పౌండేషన్ రాష్ట్ర కమిటీ ఏర్పాటు చేసిన భోజనాలను అన్నా ఎన్టీఆర్ జనార్ధన్ క్యారేజీ ద్వారా 1015 వ రోజు పేదలకు భోజన వసతి కల్పించారు.ఈసందర్భంగా సుబ్బు మాట్లాడుతూ మంత్రి వాసంశెట్టి సుభాష్ జన్మదిన శుభ సందర్భంగా రామచంద్రపురంలో 42 పేద పిల్లలను దత్తత తీసుకోవడం సంతోషకరమైన విషయమన్నారు. అడిగిన వెంటనే ప్రతి నిరుద్యోగికి ఉపాధి కల్పిస్తున్న సుభాష్ అభినందనీయులని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అడపా గోపి మండపాక నాగబాబు మిత్రమండలి ఫౌండేషన్ సభ్యులు టిడిపి కార్యకర్తలు సుభాష్ అభిమానులు పాల్గొన్నారు.

# ఇంటింటా వెలుగులు నింపుతున్న "తల్లికి వందనం".

**కటకంశెట్టి వెంకట ప్రభాకర్ (బాబి).. కాకినాడ రూరల్ నియోజకవర్గం కోకో ఆర్డినేటర్**

**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ ప్రతినిధి:** మంగళవారం కాకినాడ రూరల్ తెలుగుదేశం పార్టీ కోఆర్డినేటర్ కటకంశెట్టి ప్రభాకర్ కార్యాలయం నందు మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం ఎన్నికల ముందు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలలో ఒకటైన ప్రధాన హామీ తల్లికి వందనం ను ప్రజలు నమ్మి కూటమి ప్రభుత్వానికి బ్రహ్మరథం పట్టారని, ఆ నమ్మకాన్ని వమ్ము చేయక తల్లికి వందనం పథకం అమలు చేయడం రాష్ట్రంలో పండుగ వాతావరణం కనిపిస్తుందని, వైఎస్ఆర్సిపి నాయకులు అంటే పార్టీ అధ్యక్షుడి నుంచి గ్రామస్థాయి నాయకులు వరకు ఈ పథకం విషయం చాలా విమర్శలు చేశారని, వాటి అన్నిటిని లెక్కచేయకుండా తనకు తెలిసిన విద్య మాటలతో కాదు చేతలతో చేసి చూపించిన మా నాయకుడు విజినరీ లీడర్ సంపద సృష్టికర్త ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తనకు తానే సాటి, విద్యా సంవత్సరం మొదలైన రోజే ఈ పథకం అమలు చేయడంతో విద్యార్థులు తల్లిలు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు, విమర్శించినవారే జేజేలు పలుకుతున్నారని, గత ప్రభుత్వం 42 లక్షల విద్యార్థులకు అమ్మ ఇస్తే, కూటమి ప్రభుత్వం 67 లక్షల విద్యార్థులకు పదివేల కోట్లకు పైగా భారీ నిధులు విడుదల చేయడం, రాష్ట్ర చరిత్రలోనే కాదు, రాష్ట్రాల చరిత్రలోనే ఉండదని, జనవరి నెలలో అమలుపరిస్తే అప్పుడు ఆ మొత్తం కోడిపందాలకు, మద్యం సేవించుటకు ఉపయోగించే వారిని, ఇప్పుడు విద్యార్థులు స్కూల్ ఫీజులు, పుస్తకాలు ఇతర అవసరాల కోసం ఉపయోగపడుతున్నాయని విద్యార్థులు తల్లిలు అరసం వ్యక్తం చేస్తున్నారన్నారు, ఇంట్లో ఒకరు ఉంటే 13000 ఇద్దరు ఉంటే 26000 ముగ్గురు ఉంటే 39,000 నలుగురు ఉంటే 52,000 అలా ఒక్కొక్కరికి 13000 రూపాయలు చొప్పున జమవుతున్నాయని, ఈరోజు తల్లుల ఆనందంలో చిరునవ్వులు చిందిస్తున్నాయని ఈ కార్యక్రమంలో కాకర్లపల్లి చలపతిరావు,కంచిమర్తి లావణ్య, ఏటుకూరి నాగమణి, పడాల గురుమూర్తి బచ్చుల కామేశ్వరరావు, మార్కండేయులు, సవరపు సత్తిబాబు,చోడిశెట్టి కృష్ణ, గుబ్బల భాస్కరరావు,




గుడాల లోవరాజు, పొదరుపు ఉమా, మందారపు చిట్టిబాబు, తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

